పశ్చిమ ఉదారత

విరాళాల సేకరణలో తొలిస్థానం



చెక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో పశ్చిమగోదావరి జిల్లా వాసులు ఉదారత చాటుకున్నారు. విరాళాల సేకరణలో జిల్లా తొలి స్థానంలో నిలిచిందని కలెక్టర్ నాగరాణి తెలిపారు. జిల్లాలో సేకరించిన రూ.1,17,75,351 విరాళాల చెక్కులను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శుక్రవారం అందజేసినట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వం పిలుపు మేరకు జిల్లాలో దాతలు, వివిధ సంస్థలు, ఉద్యోగులు, ప్రజలు స్పందించి విరాళాలు ఇచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు. బాధితులకు ఆహార పొట్లాల సరఫరాలోనూ ఇక్కడ దాతలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించారన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వారి దాతృత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



నిడమర్రు మండలం పెదనిండ్రకొలను తూర్పుపేట రామాలయంలో అమ్మవారిని రూ.1.2 కోట్ల నగదు, 140 కాసుల బంగారంతో ధనలక్ష్మిగా అలంకరించారు.

క్రీడా వికాసం.. భవిత ఉల్లాసం

ఉమ్మడి జిల్లాలోని కేవీకేలకు మోక్షం



తణుకులో దాదాపు పూర్తయిన భవనం

పాలకొల్లు, న్యూస్‌టుడే: 'రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్రీడా వనరులు సమకూర్చబోతున్నాం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు క్రీడాభివృద్ధికి కొత్త పాలసీ రూపొందిస్తాం. క్రీడాకారులను ప్రోత్సహించడానికి రూ.10 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తాం' ఈ నెల 10న విజయవాడలో నిర్వహించిన క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెప్పిన మాటలివి.

ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులకు మంచి రోజులు వస్తున్నాయి. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం నియోజకవర్గానికో క్రీడా వికాస కేంద్ర నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసింది. చాలా చోట్ల పనులు ప్రారంభమైనా 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో వీటిపై క్రీనీడలు అలముకున్నాయి. 80 శాతం పనులు పూర్తయినా తాడేపల్లిగూడెం, తణుకు వికాస కేంద్రాలను సైతం అలానే వదిలేశారు తప్ప మిగిలిన పనులు పూర్తి చేసి యువ క్రీడాకారులను ప్రోత్సహించలేక పోయారు.

పనులు పునఃప్రారంభం.. అప్పట్లో ఉమ్మడి జిల్లాలో 14 ప్రాంతాల్లో క్రీడా వికాస కేంద్రాలు మంజూరు చేశారు. పట్టణాలు నియోజకవర్గ కేంద్రాలుగా ఉన్న చోట ఈతకొలనులు, జల క్రీడల వంటి పనులు చేపట్టారు. నేటికీ ఒక్కచోట కూడా పూర్తి గాని దుస్థితి. తాజా నిర్ణయంతో అన్నిచోట్ల త్వరలో పనులు పునఃప్రారంభం కానున్నాయి.

★ ఏలూరు జిల్లా భీమడోలు, ఉంగుటూరు పశ్చిమలో తణుకు, తాడేపల్లిగూడెంలో వికాస కేంద్రాల పనులు ఎక్కువ శాతం పూర్తయ్యాయి. వీరవాసరం, ఆచంట, మొగల్తూరు, పోలవరం నియోజకవర్గంలోని కేఆర్‌పురం ప్రాంతాల్లో నిర్మాణాలు పునాదుల దశలోనే నిలిచిపోయాయి. దీనిపై పశ్చిమ డీఎస్‌డీఓ రాజేశ్ మాట్లాడుతూ శాప్‌కు సంబంధించిన ఇంజినీరింగ్ అధికారులు బదిలీ అయ్యారని కొత్తవారు వచ్చాక పనులు ప్రారంభమవుతాయన్నారు.

అభయ రూపిణి.. విజయ ప్రదాయిని



అలంకరణలో మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, ఆకివీడు, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవార్లు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ కళా వేదికపై చండీ హోమం, సామూహికంగా లక్ష కుంకుమార్చనలు చేయించారు. అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ అమ్మవారిని దర్శించుకొని అరటి పండ్ల గెల సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

✦ ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతంలోని ఇల్లాపు వారి వీధికి చెందిన మహిళలు శుక్రవారం పెద్దింట్లమ్మవారికి బోనాలు సమర్పించారు.



ఆకివీడు: అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

రేపటి నుంచి శ్రీవారి తిరుకల్యాణోత్సవాలు!



ముస్తాబైన శేషాచలం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చిన వేంకన్న ఆశ్వయుజ మాస తిరుకల్యాణోత్సవాలకు శేషాచలం ముస్తాబైంది. ఈ నెల 13 నుంచి 20 వరకు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. స్వామి, అమ్మవార్లను వధూవరులను చేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వీటిని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం, పరిసరాలు విద్యుద్దీప కాంతులతో ధగధగలాడుతున్నాయి.

ముఖ్య కార్యక్రమాలు..

● 13న స్వామి, అమ్మవార్లను వధూవరులను చేయడం. రాత్రి 7 గంటలకు గజవాహనంపై గ్రామోత్సవం. ● 14న ధ్వజారోహణ, రాత్రి 9 గంటలకు శేష వాహనంపై గ్రామోత్సవం. ● 16న ఉదయం 7 గంటలకు సూర్య ప్రభ వాహనంపై గ్రామోత్సవం, రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం. ● 17న రాత్రి 8 గంటలకు స్వామివారి తిరుకల్యాణోత్సవం, అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం. ● 18న రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవం. ● 19న ఉదయం 7 గంటలకు చక్రస్నానం, రాత్రి 7 గంటలకు శ్రీవారి ధ్వజా అవరోహణ. ● 20న ఉదయం 9గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం, రాత్రి 7గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవ.

సహకారంపై రుణ భారం

ఉపయోగం లేని ప్రాంతాల్లో గోదాముల నిర్మాణం

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు గ్రామీణ, నరసాపురం, పెనుగొండ గ్రామీణం, న్యూస్‌టుడే

రైతుల పేరు చెప్పి వైకాపా నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు చేపట్టిన గోదాముల నిర్మాణం ప్రాథమిక సహకార సంఘాలకు భారంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పంటను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తుండటంతో రూ.కోట్ల వ్యయంతో అనువుకాని ప్రాంతాల్లో నిర్మించిన గోదాముల వల్ల ఎవరికి ఉపయోగమని రైతులు ప్రశ్నిస్తున్నారు.

✦ తణుకు మండలం కొమరవరం శివారులో గోదాము నిర్మించారు. దీంతో ఇది కేవలం రెండు, మూడు గ్రామాలకే ఉపయోగం ఉంటుంది. కోనాల, ముద్దాపురం, దువ్వ, తేతలి, మండపాక తదితర గ్రామాల రైతులు పంట నిల్వ చేసుకుంటే ఆయా ప్రాంతాన్ని బట్టి 10 నుంచి 20 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.



✦ మొగల్తూరు మండలం రామన్నపాలెంలో గోదాము నిర్మాణం పూర్తయి ఏడాదిన్నరైంది. పంచాయతీ స్థలాన్ని 33 ఏళ్లకు లీజుకు తీసుకుని నిర్మించారు. అయితే నేటికీ అందుబాటులోకి రాలేదు. ఇక్కడ అవసరం లేకున్నా నిర్మించారనే ఆరోపణలు రైతుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

✦ ఆచంట మండలం చినమల్లంలో గోదాము నివాసాల మధ్యలో నిర్మించారు. వర్షాకాలంలో ఆ ప్రాంతం మునిగిపోతోంది.

నిర్మాణం పూర్తయినా జిల్లాలో సుమారు 40 వరకు మాత్రమే లాభాల్లో నడుస్తున్నాయి. వైకాపా అనుయాయులకు లాభం చేకూర్చేందుకు వీటిని తెరపైకి తెచ్చి, సంఘాలపై మరింత ఆర్థిక భారం మోపారన్న విమర్శలు ఉన్నాయి. గోదాము ఒక్కోదానిపై రూ.40 లక్షలు ఖర్చు చేస్తున్నారు. పీఏసీఎస్ తక్షణం రూ.4 లక్షలు భరించింది. మిగతా రూ.36 లక్షలు డీసీసీబీ ద్వారా రుణాలు తీసుకున్నారు. ఏడాదికి రూ.4.66 లక్షలు, అసలు రూ.1.26 లక్షల వడ్డీతో చెల్లించాలి. అనువుకాని చోట ఏర్పాటు చేస్తుండటంతో రైతులు అద్దెకు తీసుకుంటారో లేదోనని సందేహంతో గోదాములను స్వాధీనం చేసుకునేందుకు పీఏసీఎస్‌లు వెనకడుగు వేస్తున్నాయి.

ఇదీ పరిస్థితి... జిల్లాకు 129 గోదాములు మంజూర య్యాయి. నిర్మాణం చేపట్టి ఏడాది దాటినా చాలాచోట్ల నేటికీ అందుబాటులోకి రాలేదు. భీమవరం, కాళ్ల, శేరేపాలెం, మత్స్యపురి, కేశవరం, పిప్పర, మహదేవపట్నం, ఏలూరుపాడు, శృంగవృక్షం, మోగల్లు, మల్లవరం, చేమకూరిపాలెం, రామన్నపాలెం తదితర ప్రాంతాల్లో మల్టీపర్పస్ గోదాములు నిర్మిస్తున్నారు. కానీ ఆ మేరకు వసతులు కల్పించడం లేదు. బిల్లులు మంజూరు చేయకపోవడంతో కొన్ని చోట్ల మధ్యలోనే నిలిచిపోయాయి.

జిల్లాలో సహకార సంఘాలు	122
గోదాముల నిర్మాణం	24
అందుబాటులోకి వచ్చినవి	6
సామర్థ్యం	500 టన్నులు
నిధులు	రూ.10.56 కోట్లు

అక్కడ మాకొద్దు బాబోయ్!

చేరేందుకు ఆసక్తి చూపని సబ్‌రిజిస్ట్రార్లు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖకు సంబంధించి పశ్చిమ గోదావరి జిల్లాలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. బదిలీలు పూర్తయినా తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం సబ్‌రిజిస్ట్రార్లుగా ఎవరూ రాలేదు. అక్కడ పని చేయడం మా వల్ల కాదు బాబోయ్ అంటూ చాలా మంది చేతులెత్తేశారు. అసలు కౌన్సెలింగ్‌లో ఎవరూ ఆ కార్యాలయాలను కోరుకోకపోవడం గమనార్హం.

ఎందుకిలా?.. తాడేపల్లిగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సుమారు 14 మంది ప్రైవేటు వ్యక్తులు పని చేస్తున్నారు.. అక్కడ ఎలాంటి వ్యవహారమైనా వారి కనుసన్నల్లో జరగాల్సిందే. అక్కడ ఏ అధికారి వచ్చినా వారిని దాటుకుని పని చేయడం కష్టమని ఆ శాఖ ఉద్యోగుల నుంచి వినిపిస్తోన్న మాట. ప్రతి కీలకమైన పనిని వారే దగ్గరుండి చేస్తుంటారనే పేరుంది. ఈ కార్యాలయంలో గతంలో కీలకమైన రికార్డులు కనిపించకుండాపోయాయి. అప్పట్లో అదొక సంచలనంగా నిలిచింది. సమీప నియోజకవర్గంలో జాయింట్-2గా ఉన్న ఒక అధికారి ఇక్కడ సబ్‌రిజిస్ట్రార్‌గా వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. నరసాపురం, పాలకొల్లు కార్యాలయాలు అంటే ఒకప్పుడు ఎంతో పోటీ. కానీ ఇప్పుడు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. నరసాపురం కార్యాలయంలో గతంలో అనిశా దాడులు జరిగినప్పుడు ప్రధానసాక్షిగా ఉన్న ఒక ప్రైవేటు వ్యక్తి హవానే ఇప్పటికీ కొనసాగుతోంది. గతంలో కొంత కాలం అతడ్ని తప్పించినా ప్రస్తుతం పని చేస్తున్న అధికారి అతడ్ని మళ్లీ చేరదీయడంతో పరిస్థితి మొదటికొచ్చింది. ఈ విషయాన్ని భీమవరం జిల్లా రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా డీఐజీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే మూడు చోట్లా నియామకాలు పూర్తి చేస్తారని వెల్లడించారు.

దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకొని తిరిగొస్తూ.. 14లో

175 దుకాణాలు.. 5,415 దరఖాస్తులు

భీమవరంలో అత్యధికం



లాటరీ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, అధికారులు

స్టేషన్ల వారీగా ఇలా..

✦ ప్రాంతం	✦ దుకాణాలు	✦ దరఖాస్తులు
భీమవరం	40	1,258
తాడేపల్లిగూడెం	36	1,222
తణుకు	33	876
నరసాపురం	24	946
పాలకొల్లు	19	873
ఆకివీడు	23	240

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో 175 మద్యం దుకాణాలకు గడువు ముగిసే సమయంలో 5,415 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులను శని, ఆదివారాల్లో పరిశీలించి 14న లాటరీ నిర్వహిస్తారు. దీనికి సంబంధించి కాళ్ల మండలం పెదఅమిరంలోని నిర్మలాదేవి కల్యాణ మండపంలో ఏర్పాట్లను ఎక్సైజ్, పోలీసు అధికారులతో కలిసి జేసీ టి.రాహుల్ కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు.

సగటున 30.. భీమవరం ఆబ్కారీ స్టేషన్ పరిధిలో 40 దుకాణాలకు అత్యధికంగా 1,258 దరఖాస్తులు వచ్చాయి. తక్కువగా ఆకివీడు స్టేషన్ పరిధిలో వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి 30 వరకు దరఖాస్తులు వచ్చాయి. వీటిలో గడువు సమీపించాక అందినవే ఎక్కువ. కొన్ని జిల్లాల తరహాలోనే ఇక్కడ కూడా ఇతర ప్రాంతాలకు చెందినవారు దరఖాస్తు చేశారా అనేది దుకాణాల ఏర్పాటు సమయంలో తెలుస్తుందని వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

పారదర్శకంగా లాటరీ ప్రక్రియ : కలెక్టర్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల కేటాయింపునకు అక్టోబరు 14న లాటరీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ నాగరాణి తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పెదఅమిరంలోని నిర్మలాదేవి కల్యాణ మండపంలో లాటరీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ నిబంధనల మేరకు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు, వాహనాల పార్కింగ్‌కు తగిన చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుదారులకు లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలతో సంక్షిప్త సందేశాలు పంపుతామన్నారు. సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి కుమరేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, డీఎస్పీ జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ రసీదులతో రూ.14 కోట్లకు టోకరా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో రొయ్యల వ్యాపారి ఒకరు రూ.14 కోట్లు కాజేసిన వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అతడు ఓ కంపెనీ పేరిట నకిలీ రసీదులు తయారు చేసి ఇతర వ్యాపారులను బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది. అతడు రైతుల నుంచి సరకు కొనుగోలు చేయడానికి సరిపడా నగదును ప్రైవేటు వ్యక్తుల నుంచి తీసుకున్నారు. ఆ సరకును ప్రముఖ కంపెనీకి విక్రయించినట్లు రసీదులు చూపి సొమ్ము త్వరలోనే అందుతుందని నమ్మించాడు. నెలలు గడుస్తున్నా నగదు చెల్లించకపోవడంతో అనుమానం రావడంతో బాధితులు సంబంధిత ఆక్వా పరిశ్రమకు వెళ్లి అడిగారు. ఆ వ్యక్తి తమకు ఎలాంటి సరకు విక్రయించలేదని, రసీదులు కూడా నకిలీవని చెప్పడంతో బాధితులు తీవ్ర ఆందోళన గురయ్యారు. సమస్య పరిష్కారం కాకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు.

సాగునీటి సంఘాలకు ఎన్నికల నగారా

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 16న ఎన్నికల ప్రకటన విడుదల చేసి 40 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించింది. నవంబరులో ఎన్నికలు జరగనున్నాయి. నిర్వహణపై మార్గదర్శకాలు ఈ నెల 14న వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం.



భీమవరం వద్ద గోస్తనీ- వేల్పూరు కాలువ

ఎంతో కీలకం.. జలవనరుల శాఖకు సంబంధించి జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, ఉండి సబ్ డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో ఒక ప్రాజెక్టు కమిటీ, 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 131 సాగునీటి సంఘాలు ఉన్నాయి. వీటన్నింటికీ ఎన్నికలు జరగనున్నాయి. డెల్టా మొత్తానికి ఉండే ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష పదవి కీలకమైంది. ఈ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. నీటి పంపిణీ, కాలువల నిర్వహణ బాధ్యతను ఆయా సంఘాలు పర్యవేక్షిస్తుంటాయి. ఆయా ప్రాంతాల్లో పనుల ఆవశ్యకతను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించుకోవడం, తర్వాత పనులను దగ్గరుండి చూసుకోవడం వరకు ఎన్నో బాధ్యతలు ఈ సంఘాలపై ఉంటాయి.


గాలికొదిలేసిన వైకాపా సర్కారు.. సాగు నీటి సంఘాల్లో రైతులే సభ్యులుగా ఉంటారు. వీరు కనీస బాధ్యతగా కాలువల నిర్వహణ పనులు చేయించేవారు. గత వైకాపా సర్కారు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టించుకొనే వారు లేక కాలువలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కనీసం చేలలో నీరు మురుగు కాలువల ద్వారా దిగువకు వెళ్లే అవకాశమే లేకుండాపోయింది. భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ చాలా చోట్ల పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ ప్రభావంతో జిల్లాలో దాదాపు 15వేల ఎకరాల్లో సాగును రైతులు విరమించుకున్నారు.

16న ప్రకటన.. 40 రోజుల్లో ప్రక్రియ పూర్తి

జిల్లాలో ఇలా	
సాగు భూమి	4.03 లక్షల ఎకరాలు (వరి, ఆక్వా)
ప్రధాన పంట కాలువలు	9 (245 కి.మీ.)
అనుబంధ కాలువలు	303 (1,451 కి.మీ.)

ఆహార భద్రతకు ఊతం

2028 వరకు ఉచిత పోర్టిఫైడ్ బియ్యం



ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు గ్రామీణం, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనలో భాగంగా ఫోర్టిఫైడ్ బియ్యంను 2028 వరకు ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబరుతో గడువు ముగుస్తుండటంతో 2028 డిసెంబరు వరకు ఆహార భద్రత కార్డుదారులకు ఉచిత బియ్యం పంపిణీకి కేంద్రం ఆమోదించింది. ఉమ్మడి జిల్లాలో 11,98,695 కార్డులున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో లబ్ధిదారులకు నాలుగేళ్ల పాటు లబ్ధి చేకూరనుంది. అంత్యోదయ కార్డులు ఉన్న వారికి 35కిలోల చొప్పున, ఆహార భద్రత కార్డుల వారికి అయిదు కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం వీరందరికీ ఫోర్టిఫైడ్ బియ్యం ఇవ్వనున్నారు. వీటిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 పోషకాలుంటాయి.

జిల్లా	పశ్చిమ	ఏలూరు
రేషన్‌కార్డులు	5,67,651	6,31,044
దుకాణాలు	1,052	1,123
స్టాక్ పాయింట్లు	5	6

గుర్తించడం ఇలా.. బియ్యంలో పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫోర్టిఫైడ్ అంటారు. ఎంపిక చేసిన పరిశ్రమల్లో మాత్రమే తయారు చేస్తారు. వీటిని గుర్తించడానికి ఒక అధికారిక చిహ్నం ఉంది. ప్యాక్ చేసిన సంచుల మీద నీలిరంగులో ప్లస్‌గుర్తు, దానిపక్కన ఎఫ్ అన్న ఆంగ్ల అక్షరం ఉంటాయి.

తీరం.. ఘోరం..!



పెదమైనవానిలంక నుంచి చినమైనవానిలంక వెళ్లే రోడ్డులో పొక్లెయిన్‌తో తవ్వకాలు



కేపీ పాలెం బీచ్ నుంచి చినమైనవానిలంక వద్ద కోతకు గురవుతున్న తీరం

పశ్చిమ గోదావరి జిల్లాలోని తీర ప్రాంతాల దుస్థితికి అద్దం పట్టే దృశ్యాలు ఇవి. ప్రకృతి వైపరీత్యాలు, తుపానుల నుంచి సముద్రతీరప్రాంత రక్షణకు గతంలో 'షెల్టర్‌బెల్ట్ ప్లాంటేషన్' పేరుతో సరుగుడు తోటలు పెంచారు. కాలక్రమంలో కొన్ని కొట్టుకుపోగా మరికొన్ని ఆక్రమణకు గురవుతున్నాయి. వీటి స్థానంలో చేపలు, రొయ్యల చెరువులు తవ్వేస్తున్నారు. 'యాంటీ ఎరోజన్ ఎంబాంక్‌మెంట్' ప్రాజెక్టులో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పెదమైనవానిలంక తీరంలో 2022లో రక్షణ గోడ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంతవరకూ పనులు మొదలు కాలేదు.

- ఈనాడు, నరసాపురం



చినమైనవానిలంకలోని మడఅడవుల్లో తవ్విన చేపల చెరువులు

నిస్సహాయులపై వాత్సల్యం

ఈ నెల 25 వరకు అవకాశం

వీరవాసరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కేంద్రం మిషన్ వాత్సల్య పథకాన్ని అమలు చేస్తోంది. నిస్సహాయులైన చిన్నారులకు ఈ పథకం ద్వారా ప్రతినెలా రూ.4 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. కరోనా వ్యాప్తి సమయంలో తల్లిదండ్రుల్లో ఒకరు లేదా ఇద్దరూ మృత్యువాత పడటంతో ఎంతో మంది చిన్నారులు అనాథలుగా మిగిలారు. ఇలాంటి బాధితుల్లో 18 ఏళ్లలోపు వయసు వారికి ఈ పథకం భరోసా కల్పించనుంది.

కేంద్ర ప్రభుత్వం 2022లో ఈ పథకాన్ని ప్రకటించి అమలుకు ఆదేశాలు ఇవ్వగా అప్పటి వైకాపా సర్కారు లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు(ఆరు నెలలు) 358 మంది చిన్నారులకు రూ.24 వేల చొప్పున రూ.85.92 లక్షలను వారి ఖాతాల్లో జమ చేసింది. తాజాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో బాధిత చిన్నారులను గుర్తించి సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలి. జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తల్లి, తండ్రి, లేదా సంరక్షకుల ఆధార్, రేషన్ కార్డు నకలు, బ్యాంకు ఖాతా వివరాలు అందజేయాలి. దరఖాస్తుకు ఈ నెల 25వ తేదీ వరకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

400 మందిని గుర్తించాం

రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రారంభించాం. 400 మందిని గుర్తించాం. తొలి విడత లబ్ధిదారులు 358 మందితో కలిపి వచ్చే ఏడాది 758 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఎంపిక ప్రక్రియ మండల, జిల్లా కమిటీల ద్వారా జరుగుతుంది.

- రాజేశ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి

తక్కువ ధరకే నిత్యావసర సరకుల విక్రయం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్లలో కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం తరపున వాటిని తక్కువ ధరకే అందించేందుకు దుకాణాలు ప్రారంభిస్తున్నామని ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. భీమవరంలో 18వ నంబరు రేషన్ దుకాణం వద్ద వంట నూనెలు విక్రయించే కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. స్వయంగా కొంత మంది కొనుగోలుదారులకి కొన్ని నూనె ప్యాకెట్లను విక్రయించారు. అనంతరం ఇటీవల కలెక్టర్ ప్రారంభించిన సరుకుల విక్రయ కేంద్రంలో తనిఖీలు చేశారు. దుకాణం నిర్వహణ ఎలా చేస్తున్నారో ఆరా తీశారు.

పాలకొల్లులో 60.4 మి.మీ. వర్షం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు 20.1 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పాలకొల్లు మండలంలో 60.4 మి.మీ. వర్షం కురిసింది. మండలాల వారీగా పోడూరు 58.4, పెనుగొండ 32.2, ఆచంట 25.4, పెనుమంట్ర 25.4, యలమంచిలి 25.2, అత్తిలి 24.8, వీరవాసరం 16.4, మొగల్తూరు 16.2, గణపవరం 15.4, తణుకు 15.2, భీమవరం 14.4, నరసాపురం 14.4, మిగిలిన మండలాల్లో పది మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

92.7 FM Rajamahendravaram ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈవినింగ్-మేస్ట్రో	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకొని తిరిగొస్తూ..

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి • మరొకరికి తీవ్ర గాయాలు


దండా యశ్వంత్ (పాత చిత్రం)

దేవరపల్లి, న్యూస్‌టుడే: భవానీ దీక్ష పూర్తి చేసుకొని విజయవాడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి ముడుపు చెల్లించుకొన్న ఇద్దరు భక్తులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై ఒకరు దుర్మణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల వివరాలు ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన దండా యశ్వంత్(28) రాజమహేంద్రవరంలో అద్దె ఇంట్లో ఉంటూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. ఆయన తల్లిదండ్రులు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తమ్ముడు విజయవాడలో చదువుతున్నాడు. దసరా ఉత్సవాల సందర్భంగా కొంతమంది మిత్రులతో కలిసి యశ్వంత్ భవానీ దీక్ష చేపట్టారు. గురువారం విజయవాడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి ముడుపు చెల్లించుకొని స్నేహితుడి ఆకుల అభిశేషుతో కలిసి ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరానికి బయలుదేరారు. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో దేవరపల్లి మండలం యర్నగూడెంలోని జాతీయ రహదారిపై గండి చెరువు సమీపంలో వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ప్రమాదవశాత్తు జారిపోయి రహదారి మధ్యలో ఉన్న విభాగినిని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో యశ్వంత్(28) అక్కడికక్కడే మృతి చెందగా, ఆకుల అభిశేషుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హైవే పోలీసులు అంబులెన్స్‌లో తొలుత కొవ్వూరు, అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. యశ్వంత్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గోపాలపురం సీహెచ్‌సీకి తరలించారు. చేతికందొచ్చిన మనుమడి మృతితో యశ్వంత్ తాతయ్య, నానమ్మ శోకసముద్రంలో మునిగారు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

మున్సిపల్ అధికారులపై లోకాయుక్తలో ఫిర్యాదు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలోని పలువురి అధికారులపై లోకాయుక్తలో కేసు నమోదైంది. మున్సిపాలిటీలో పలు అవినీతి, అక్రమాలు జరిగాయంటూ తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ కొద్ది నెలల కిందట లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ వనరులు, వాహనాల అద్దె, సిబ్బంది, నిధుల దుర్వినియోగం, అక్రమ వసూళ్లు, లంచాలు వంటి అంశాలను ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు విచారణ నివేదికను ఖరారు చేయడానికి 2022-2023, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో కమిషనర్, ఇంజినీరింగ్, ప్రజారోగ్యం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల్లో పనిచేసిన అధికారుల పదవీకాలం తదితర వివరాలను తెలియజేయాలంటూ పురపాలక శాఖ సంచాలకుడిని లోకాయుక్త కోరింది. మున్సిపల్ ఆర్డీ చించినాడ నాగ నరసింహారావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల వివరాలను సోమవారం ఇవ్వనున్నట్లు కమిషనర్ ఏసుబాబు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

EENADU eClassifieds

AGRI BUSINESS

నరసాపురం దగ్గర్లో 18 ఎకరాల రొయ్యల చెరువు కరెంటు, పైపులైన్ సౌకర్యాలతో లీజుకు ఇవ్వబడును. Cont: 96520 55168

AUTO

VEHICLES FOR SALE

2017 మోడల్ (August) Toyota Fortuner, High-end మోడల్, ఆటోమేటిక్, బండి నెంబర్: AP05 EC 1111, వైట్ కలర్, షోరూమ్ మెయింటెనెన్స్ కారు అమ్మకమునకు కలదు. ✆ 94418 15973, 93951 33359.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DEALERS AND DISTRIBUTORS BHARAT ASSAM TEA వారి దసరా శుభాకాంక్షలు. SP AGENCIES Cell: 98661 44985, 79815 30158

FINANCIAL SERVICES

మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలోనైనా ఎక్కడైనా లోన్స్ ఇప్పించబడును మరియు లోన్స్ ఇప్పించుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సంప్ర॥ శ్రీ సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్, చిన్నబజార్ రోడ్, కత్తెరవీధి జం॥, శ్రీకాకుళం. ✆ 9701157111, 9063568887.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంకు వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబి కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

REAL ESTATE

FLAT FOR SALE

ఏలూరు మినీబైపాస్ K.K. రాజు గ్రీన్ సిటీలో గ్రీన్ స్పేస్ అపార్ట్‌మెంట్ నందు తూ॥ఫే॥ గల 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1461 Sft, 1323 Sft) అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. కప్‌బోర్డ్స్, హోమ్ ఆటోమిషన్. ✆ 95252 83848.

ఏలూరు తంగెళ్ళమూడి, మావయ్యగారితోట సూర్య కళ్యాణ మండపం ప్రక్కన పార్వతి ప్యారడైజ్ నందు 1200 Sft 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94401 88188, 95539 66666.

భీమవరం పట్టణం, సెయింట్ మేరీస్ స్కూల్ ప్రక్కన, STR ప్లాజా 3rd Floorలో 1500 Sft. East Facing 3 BHK Flat అమ్మకమునకు కలదు. Cont: 94 94 95 56 78.

భీమవరం మునిసిపల్ ఏరియా, నరసయ్య అగ్రహారం, FCI Colony, BJP ఆఫీసు దగ్గరలో శ్రీసాయి నిలయము నందు 2వ అంతస్థులో ఫ్లాట్ నెం. సి-1 బ్యాంకువారిద్వారా అమ్మకమునకు కలదు. ✆ 82977 37335, 79939 38453, 99598 31538.

దసరా ఆఫర్. 5 గ్రా.ల గోల్డ్ ఫ్రీ. రాజమండ్రిలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న లగ్జరీ Flats Sft. 2,900/- నుండి 5,600/-, ఓపెన్ ప్లాట్స్ గజం 6,000 నుండి 28,000 వరకు. ✆ 89889 84333.

తణుకు నరేంద్ర సెంటర్‌లో 2BHK 1100 sft అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (24/7 CC TV & సెక్యూరిటీ), కార్ పార్కింగ్, రూ. 35 లక్షలు. 20 గజాలు రిజిస్ట్రేషన్. సెల్: 88975 31977, 93904 57276.

HOUSE FOR SALE

నివాస భవనం అమ్మకం

1. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, కడకట్ల ఏరియా, ఆర్. ఎస్. నెం. 140/7బి లోని 320 చ॥గ॥ల స్థలం అందు గల భవనం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN002)
2. ఆర్.ఎస్.నెం.201/5 లోని 126 చ॥గ॥ల స్థలం అందు గల క్రింది, మొదటి, రెండవ అంతస్తులతో కూడిన భవనం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN004)

Visit website : www.ebkray.in
98660 27578 91609 49910

ఏలూరు చాణిక్యపురి కాలనీ 2 రోడ్‌లో 350 గ॥ల్లో G+1 బిల్డింగ్ పడమర ఫేస్‌ది (సెమీ ఓల్డ్‌ది) అమ్మకమునకు కలదు. ✆ 91824 60004, 63028 19976.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ ★**కొవ్వూరు ఊరులో** Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

తణుకు- గర్ల్స్ హైస్కూల్ దగ్గర ఉత్తరం పడమర కార్నర్ బిట్ 143 చ॥గ॥లో ఉన్న 3 స్టైయిర్స్ బిల్డింగ్ అమ్మకం. రేటు 95 లక్షలు. 50 లక్షలు పైన లోన్ వస్తుంది. ✆ 94901 05646.

LAND FOR SALE

కోకో, కొబ్బరి, వరి, పామాయిలు తోటలు మరియు ఇండస్ట్రీయల్‌కు ఉపయోగపడే ల్యాండ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర॥ ✆ 62810 03074.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

తుని దగ్గర 45 ఎకరాలు పామాయిల్ మొక్కలు పొలం ఎకరం 21L. జగ్గంపేట దగ్గరలో D-ఫార్మ్ ల్యాండ్ 60 Ac & 20 Acలు 17 లక్షలు ఎకరా. కొత్తగా నిర్మాణం అవ్వబోతున్న మా అపార్ట్‌మెంట్స్ 1 BHK 18L & 2 BHK 42L. రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్. రాగాస్ బిల్డర్స్, Rjy, 95733 53388, 93462 36435.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి అట్లపాడు వెళ్లేరోడ్‌లో 1.32 1/2 ఎకరం మరియు తాడేపల్లిగూడెం మండలం, ఆరుళ్ళ గ్రామంలో మరంపల్లి రైల్వేగేట్ దగ్గర 1 ఎకరం 1 సెంటు మరియు 26 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 96763 66695.

తిరుపతి జిల్లా ఓజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 94401 83778.

PLOT FOR SALE

325 Sq.yds, North Face in Kranthi Nagar, Near. Nova Engg. college (Now DPS School), Tangellamudi, Eluru. No Agents. Ph: 9398835845.

స్థలములు అమ్మకం

1. తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామంలో ఎ.2.72 సెంట్లు లేదా 13164.80 చ॥గ॥ల స్థలం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN001)
2. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 10వ వార్డు, ఎల్.పి.నెం.374/86, ప్లాట్ నెం.17 లోని 361.66 చ॥గ॥ల స్థలం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN003)

Visit website : www.ebkray.in
98660 27578 91609 49910

ఏలూరు కొత్తూరు రోడ్ సుబ్రహ్మణ్య కాలనీలో సన్‌సిటీ- 1 దగ్గర తూ.ఫే. 800 చ.గ.ల స్థలం అమ్మబడును. ✆ 98486 22992.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో ఈస్ట్‌ఫేస్ 158 గ॥లు, సౌత్‌ఫేసింగ్ 7.5 గ॥లు మొత్తం 165.5 గ॥లు స్థలం అమ్మకము. ✆ 63093 70495, 77939 74822.

తణుకు, సజ్జాపురం, ఏవుళ్ళమ్మ గుడి దగ్గర 48 గజాల వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మబడును. మరిన్ని వివరములకు: ✆ 81215 57299.

ఏలూరు- శాంతినగర్ 6 వ రోడ్‌లో 256 గ॥లు టెలికాం నగర్‌లో 221 గ॥లు, చొదిమెళ్ళ RTO ఆఫీస్ వద్ద 300 గ॥లు అమ్మకము. ✆ 90007 51188.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ॥గ॥, 500 చ॥గ॥ స్థలాలు అమ్మబడును. వివరాలకు ✆ 92472 27391, సంప్రదించండి.

ఏలూరు కోడేరు రోడ్డులో ఇళ్ళ మధ్యలోనున్న 261 చ॥గ॥ స్థలం చ॥గ॥ 7200 అమ్మబడును. ఇన్వెస్ట్‌మెంట్‌కి బాగుంటుంది. గవర్నమెంట్ రేటు 12,000/-. సంప్ర॥ 94946 20620.

ఏలూరు, తూర్పువీధి, ఏడు కాల్వల రోడ్డు సెంటర్, కనకదుర్గమ్మ గుడి ప్రక్కన సుమారు 230 చ.గ. ఉత్తర ముఖ స్థలము అమ్మబడును. cell: 94411 10244, 89196 35702.

*** **దసరా** 5 డేస్ ఆఫర్, 3 లక్షలకే విశాఖపట్నం మున్సిపాలిటీ వార్డులో ఇళ్లు కట్టుకునేలా స్థలం, EMI కలదు. ✆ 7386414017, 7093632399.

ఏలూరు శెనగపప్పు బజార్ మెయిన్‌రోడ్ కమర్షియల్ బిట్ సుమారు 150 గజాలు అమ్మకం. Cont: 70952 80966.

ఏలూరు- రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో కార్నర్ స్టోన్ DTCP లేఅవుట్‌లో 800 గ॥లు స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98856 61999.

స్థలం అమ్మబడును

పెనుగొండ లింగాల వీధిలో రోడ్డుకి చేర్చి విశాలమైన పార్కింగ్ ప్రదేశం కలిగిన ద॥ఫే॥ 210 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. సెల్: 97053 46831

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరుజిల్లా ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నుండి 1Km. 2 ఎ- 25 సెంట్లు కమర్షియల్ Land for Sale. ✆ 83338 06524, 95336 64222.

LEASE/ SALE

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలో చేపల చెరువుకు అనువైన మంచినీటి వసతి గల 25 ఎ॥ భూమి లీజు/ అమ్మబడును. Ph: 9037774333

TO LET

COMMERCIAL

అద్దెకు హాస్టల్ భవనము కావలెను

భీమవరం పరిసర ప్రాంతాలలో సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయు కార్మికులకు వసతి నివాసం కొరకు 100 పడకలు కలిగిన హాస్టల్ / వసతి భవనం అద్దెకు కావలెను. ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. Contact No.: 98485 44344 98485 41117

TO-LET

భీమవరం పోలీస్‌బొమ్మ సెంటర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2200(Sqft), 1st ఫ్లోర్ 2750(Sqft), కలది బ్యాంకులకు వ్యాపారసంస్థలకు రెస్టారెంట్స్‌కి అద్దెకు కలదు. Cont: 97047 82782 94408 44081

JOBS

Wanted Specialist Doctors work with Hospital Management, Physician, Laproscopic Surgeon, Lady Gynocologist (DGO). Cont: 94410 62166.

Newly Constructing SMC Hospital requires Doctors, Nurse, Pharamacist, Lab Technician, Accountant with Tally Knowledge, Receptionist with Computer Knowledge, Accommodation facility available. ✆ 96181 16262. Interview: 16-10-24. 9AM to 1PM at Pedavegi (V & M), Eluru District - 534435.

Wanted General Manager Operations Manager Good Packages available send CV or Contact: 7032661722.

అర్జెంటుగా కావలెను. ఏలూరులోని ప్రముఖ ఆక్వా ల్యాబ్‌లో పనిచేయుటకు టెక్నీషియన్స్- 5, B.Sc., (BZC) 2/3 Y. Exp. మరియు సీనియర్ అకౌంటెంట్స్- 2, 4/5 Y. Exp. వారు కావలెను. కాంటాక్ట్: 80744 65098.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. బో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 6301330889, 6300799407.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. ✆ 96405 28899, 96406 48899.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు ★2D ECHO టెక్నీషియన్-1 ★నర్సింగ్ స్టాఫ్-3, ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. ✆ 98853 96111.

ఏలూరులో ప్రముఖ IMFS సంస్థలో వర్క్ చేయుటకు 2 వీలర్ రీ ఫైనాన్స్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుభవం గలవారు కావలెను. ✆ 99594 52614, 99594 50023.

ఇంటి దగ్గర ఉండి వర్క్ చేసే గొప్ప అవకాశం. P/T: 20,000/- F/T: 30,000/-ఆదాయం సంపాదించవచ్చును. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులేదు. ✆ 90002 15505.

రాజమండ్రి మరియు తణుకు ఏరియాలలో ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Collection Executives కావలెను. Contact No. 81219 70939, 78160 77337.

ప్రతి గ్రామములో బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఫ్రాంఛైజ్ అవకాశము కలదు. ఇది ఉద్యోగముకాదు బిజినెస్ ఫ్రాంఛైజ్. సంప్రదించండి. ✆ 90303 18679.

WANTED

భీమవరంలో ప్రముఖ బట్టల షోరూంలో పనిచేయుటకు ఈ క్రింద స్టాఫ్ కావలెను.

అనుభవం కలిగిన ఫుల్‌టైం అకౌంటెంట్ (TALLY, I.T. Returns, GST Returns) కావలెను

ఆకర్షణీయమైన జీతం

Cont. 70197 57404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.25 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం

●భీమవరం ●ఉండి

అమ్మవార్లకు సారె సమర్పణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పుర దేవత పెద్దింట్లమ్మకు భక్తులు శుక్రవారం సారె సమర్పించారు. వివిధ రకాల పిండి వంటలు, పండ్లు, పానకం, చలివిడి, పసుపు, కుంకుమ, గాజులతో ప్రదర్శనగా ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఒక భక్తుడు సమకూర్చిన పట్టుచీరను 7వ వార్డు కౌన్సిలర్ కిమిడి అరుణకుమారి కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా ఈలంపూడికి చెందిన ఎం.శ్రీనివాస రాజు, అన్నపూర్ణమ్మ దంపతులు మావుళ్లమ్మకు శుక్రవారం సారె, భారీ పూలమాలలు సమర్పించారు. ● మావుళ్లమ్మకు మార్టేరుకు చెందిన కె.శ్రీనివాసరెడ్డి దంపతులు 248 గ్రాముల వెండి సమర్పించారు.

కలశాలతో అభిషేకాలు



ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు రైల్వే స్టేషన్ రోడ్డులోని తీగలదొడ్డి ప్రాంతంలో పెద్దింట్లమ్మ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. మహిళలు పసుపు, కుంకుమ, వేపాకులు కలిపిన నీటిని కలశాలతో ఆలయానికి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి అభిషేకాలు చేశారు.



మహిషాసురమర్దిని రూపంలో..



భీమవరం: పంచారామ క్షేత్రంలో..



తోలేరులో ...



భీమవరం: 108 కలశాలతో ఊరేగింపు




ఉండి రాజులపేటలో కనకదుర్గమ్మ

మంగళ రూపిణి.. విజయ ప్రదాయనీ

భీమవరం ఆధ్యాత్మికం, వీరవాసరం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి వైభవంగా కొనసాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారిని శుక్రవారం మహిషాసురమర్దినిగా అలంకరించారు. భీమవరం మెంటేవారితోటలో బాలాత్రిపురసుందరి అమ్మవారికి 108 కలశాల గంగాజలాలతో అభిషేకాలు చేశారు. తొలుత మహిళలు కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. గొల్లవానితిప్ప రోడ్డులో ఉన్న దుర్గాలక్ష్మి ఆలయంలో సామూహికంగా కుంకుమ పూజలు చేశారు. తోలేరులో ప్రసన్న కనకదుర్గమ్మ మహిషాసురమర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కాళ్ల, పాలకోడేరు, ఉండి, న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవమూర్తిని ఐశ్వర్యలక్ష్మి రూపంలో అలంకరించారు. పాలకోడేరు మండలం కుముదవల్లిలో దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నసమారాధన చేశారు. ఉండి, ఎన్నార్పీఅగ్రహారం, యండగండి, పాములపర్రు, చెరుకువాడ గ్రామాల్లో కుంకుమ పూజలు చేశారు.

వైభవంగా అజ్జాలమ్మ జాతర



అజ్జమూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం అజ్జమూరు గ్రామ దేవత అజ్జాలమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు తెలిపారు. ఆకివీడు పరిధి అయిభీమవరం రోడ్డు ప్రాంత నివాసితులు, సీపీఎం నాయకులు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి సమస్యలను వివరించారు. తమకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా ఇళ్లను ఖాళీ చేయించవద్దని ఎమ్మెల్యేను కోరారు. అర్హులందరికీ స్థలాలు మంజూరు చేయిస్తామని, అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. సాగు, మురుగు కాలువలు, మంచినీటి చెరువు గట్ల వెంబడి ఆక్రమణలు పెరిగిపోవడంతో తాగు, సాగునీటి ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఆకివీడు పట్టణ అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలన్నారు. సీపీఎం నాయకులు కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, బీవీ వర్మ, మహిళలు పాల్గొన్నారు.



సీపీఎం నాయకులు, మహిళలతో మాట్లాడుతున్న రఘురామకృష్ణరాజు

నేడు శంకుస్థాపనలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడ అగ్రహారం గ్రామాల్లో ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు శనివారం పర్యటించనున్నట్లు స్థానిక తెదేపా నాయకులు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మూడు గ్రామాల్లో మంజూరైన రహదారులు, డ్రెయిన్ల పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

బాలికల భద్రత.. సామాజిక బాధ్యత

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బాలికల భద్రత సామాజిక బాధ్యతని కలెక్టర్ నాగరాణి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి సంబంధించిన గోడపత్రాలను ఆమె తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలకు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా భరోసా ఇవ్వాలన్నారు. బాలికలు, యువతులపై దాడులను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

గ్రామసభల వాయిదాకు విజ్ఞప్తి

ఉండి, న్యూస్‌టుడే: సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తయ్యే వరకు రీ- సర్వే గ్రామ సభలు వాయిదా వేయాలని యండగండి వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శి పీవీఎస్ గోపాలకృష్ణంరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో రీ-సర్వే తప్పులతడకగా జరిగిందని.. దానిని పూర్తిగా రద్దు చేసి పాత రికార్డుల ప్రకారం భూముల వివరాలు నమోదు చేసి రైతులకు చేయాలని శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.

హెచ్‌ఐవీ బాధితులకు పోషకాహారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో హెచ్‌ఐవీ బాధితులకు మానవతా సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పోషకాహార కిట్లు అందజేశారు. ప్రతి నెలా సరకులు అందజేస్తున్నామని సంస్థ ఛైర్మన్ బుద్దరాజు వెంకటపతిరాజు, డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు చెప్పారు.



మాట్లాడుతున్న కేబీఆర్ నాయుడు

ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నాం

భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైనా చేసిందేమీ లేదని ఏఐసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేబీఆర్ నాయుడు విమర్శించారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమవరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడతామని తెలిపారు. నాయకులు గోపాలకృష్ణంరాజు, జంపాల సుబ్రహ్మణ్యం, కడలి రామారావు, మద్దాల సాయి, సోము కేశవబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి కొత్త రూపు

సుందరీకరణ పనులకు శ్రీకారం



గతంలో నిర్మించిన ఫౌంటెయిన్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణం త్వరలోనే కొత్త రూపు సంతరించుకోనుంది. విద్య, వైద్య, వాణిజ్యపరంగా ముందంజలో ఉన్న భీమవరాన్ని జిల్లా కేంద్రం స్థాయిలో తీర్చిదిద్దేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిపై జేసీ, పురపాలక ప్రత్యేక అధికారి టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుందరీకరణ పనులకు తాజాగా శ్రీకారం చుట్టారు.



వర్ణ రంజితంగా వీధిదీపాల స్తంభాలు

ఇతర ప్రాంతాలను పరిశీలించి..

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి తదితర నగరాల్లో పార్కుల అభివృద్ధి ఎలా ఉందో పరిశీలించేందుకు పురపాలక అధికారుల బృందం వెళ్లనుంది. రాత్రివేళ విద్యుద్దీపాల వెలుగులు, రహదారులకు ఇరువైపులా పచ్చదనం, వాటి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలిస్తారు. వాహనాల నిలుపుదలకు స్థలం, చిరు వ్యాపారులంతా ఒకేచోట ఉండేలా ప్రాంగణాల ఏర్పాటు, రహదారుల విభాజకాల్లో మొక్కల పెంపకం తదితర అంశాలను పరిశీలించి మెరుగైన విధానాలను గుర్తిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేలోపు స్థానికంగా చేయాల్సిన పనులను ఇప్పటికే చేపట్టారు.

గతంలో చేసినా..!

పట్టణ ముఖ్యకూడళ్లు, రహదారుల వెంబడి స్తంభాలకు రంగుల విద్యుద్దీపాల పట్టీలను(స్ట్రిప్ లైటింగ్) రూ 1.50 లక్షలతో గతంలో ఏర్పాటు చేసినా వెలుగులు లేవు. దాతల సౌజన్యంతో ప్రకాశంచౌక్, అడ్డవంతెన వద్ద వాటర్ ఫౌంటెయిన్లు నిర్మించినా నిరుపయోగంగా ఉన్నాయి. విభాజకాలకు రంగులు వేసినా దుమ్ము, మట్టితో కలిశాయి. పైవంతెనకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఉంచిన కుండీలు కొన్ని విరిగిపోయాయి. వీటిని ఒక్కొక్కటిగా సరి చేస్తున్నారు. వీధి దీపాలకు స్ట్రిప్ లైటింగ్ పనులను ఇటీవల పూర్తిచేశారు. పార్కుల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టారు. రహదారి విభాజకాలను శుభ్రం చేయించి రంగులు వేయిస్తున్నారు. సుందరీకరణ పనులను వేగవంతం చేశామని ఎంఈ పి.త్రినాథరావు చెప్పారు.

కంకర పోసి అయిదేళ్లు!



ఉండి, న్యూస్‌టుడే: ఎన్నార్పీఅగ్రహారంలో పౌరసరఫరాల సంస్థ గోదాముల నుంచి వాండ్రం గ్రామానికి వెళ్లే జిల్లా పరిషత్తు రహదారి ఇది. సుమారు అయిదేళ్ల కిందట ఈ రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో నల్లకంకర పోసి చదును చేసి వదిలేశారు. తర్వాత పనులు నిలిచిపోయాయి. ఈ మార్గం అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించే ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. నవంబరు నుంచి జూన్ మధ్య మట్టి ట్రాక్టర్ల రాకపోకలే ఈ మార్గం దుస్థితికి కారణమని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఈ అంశంపై పంచాయతీరాజ్ డీఈఈ శ్రీనివాసరావు స్పందిస్తూ రహదారి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

మారనున్న పల్లె దారులు

ఉపాధిహామీ నిధుల కేటాయింపు

వీరవాసరం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో కనీస నిర్వహణ లేక పల్లె రహదారులు దయనీయంగా మారాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులను సైతం వైకాపా సర్కారు దారి మళ్లించడంతో అభివృద్ధి కుంటుపడింది. ఫలితంగా గ్రామాలు అభివృద్ధి దూరమయ్యాయి. ఎక్కడ చూసినా అధ్వాన రహదారులు, మురుగుకూపాలు దర్శనమిస్తున్నాయి. ఈ పరిస్థితిలో మార్పుతెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లెల్లో వసతుల కల్పనకు శ్రీకారం చుట్టింది.



వీరవాసరంలో అభివృద్ధి చేయనున్న రహదారి

గ్రామ సభల్లో చర్చించి..

భీమవరం నియోజకవర్గంలోని వీరవాసరం, భీమవరం మండలాల్లో 48 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో నాలుగు భీమవరం పురపాలక సంఘంలోవిలీనం కానుండగా మిగిలిన 44 పంచాయతీల్లో ఇటీవల గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టాల్సిన పనులపై ఈ సభల్లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మరోపక్క జల్‌జీవన్ మిషన్ నిధులతో తాగునీటి పథకాలను అభివృద్ధి చేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలో రూ.6 కోట్లతో 57 అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా మరికొన్ని అభివృద్ధి పనులకు అధికారులు నివేదికలు తయారు చేశారు.

కేటాయింపులు ఇలా...		
మండలం	పనులు	నిధులు (రూ.కోట్లలో)
వీరవాసరం	34	3.52
భీమవరం	23	3.48

త్వరలోనే శంకుస్థాపనలు

గ్రామ సభల ద్వారా ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే గుత్తేదారులకు వర్క్ఆర్డర్ల జారీ ప్రక్రియ ప్రారంభమైంది.

- జి. స్వామినాయుడు, పంచాయతీరాజ్ డీఈ, భీమవరం

మురుగు గొట్టాల తొలగింపు



పైపులను ధ్వంసం చేసిన ప్రాంతం

ఈనాడు కథనానికి స్పందన

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజలకు తాగు, సాగు నీరు అందించే పంట కాలువల్లోకి మురుగును వదులుతున్న తీరుపై 'సుజలం...సుదూరం' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 5న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అనాకోడేరు పంట కాలువలోకి ఏర్పాటు చేసిన మురుగు గొట్టాలను జలవనరులశాఖ ఆధ్వర్యంలో యంత్రం సహాయంతో తొలగించారు. ఈ కాలువలోకి మురుగు చేరకుండా తగు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.

స్వచ్ఛత అందరి బాధ్యత

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వచ్ఛత అందరి బాధ్యతని.. ప్రభుత్వ శాఖల్లో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని తపాలాశాఖ ప్రధాన కార్యాలయ ఇన్‌ఛార్జి బి.సంధ్యారాణి అన్నారు. తపాలా వారోత్సవాల్లో ఆశాఖ, విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఓ మహిళ భీమవరంలోని యనమదుర్రు కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సకాలంలో పోలీసులు స్పందించి ఆమెను కాపాడారు. స్టేషన్ రైటర్ ఎస్.శ్రీనివాసులు కథనం ప్రకారం.. ఉండి మండలం చెరుకువాడ కాపుల పేటకు చెందిన మహిళ కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె శుక్రవారం యనమదుర్రు కాలువలో దూకారు. సమాచారం తెలిసిన వెంటనే హెడ్‌కానిస్టేబుల్ కనుమూరి సత్యనారాయణరాజు, ఎస్.శ్రీనివాసులు అక్కడికి వెళ్లి స్థానిక ఆటో చోదకులతో కలిసి తాళ్ల సహాయంతో ఆమెను బయటకు తీసి కాపాడారు. కౌన్సెలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ధరల పట్టికలు తప్పనిసరి

ఆకివీడు, న్యూస్‌టుడే: సరకుల ధరల పట్టికలను దుకాణాల వద్ద తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తహసీల్దారు వెంకటేశ్వరరావు వ్యాపారులకు సూచించారు. వంటనూనెల ధరలు, విక్రయాలపై వ్యాపారులతో ఆకివీడు తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లీటరు పామాయిల్ ప్యాకెట్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌ను రూ.124 చొప్పున విక్రయించాలని. ఈ ధరలను దుకాణాల వద్ద ప్రదర్శించాలని సూచించారు.

ఆటోను ఢీకొన్న కారు.. అయిదుగురికి గాయాలు

గండేపల్లి: భీమవరానికి చెందిన కుటుంబసభ్యులు నలుగురు మహిళలు, ఒక వ్యక్తి(డ్రైవింగ్) శుక్రవారం ఆటోలో అన్నవరం వెళ్లి తిరిగి వస్తూ కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి వద్ద ప్రమాదానికి గురయ్యారు. అన్నవరం నుంచి మండపేట వెళ్తున్న కారు ఆటోను బలంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ఆటో చోదకుడు, ఒక మహిళ తలకు బలమైన గాయాలయ్యాయి. మిగిలిన ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని అంబులెన్స్‌లో రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారులో నలుగురు సురక్షితంగా ఉన్నారు.

విశాఖను టాప్-5 నగరాల్లో నిలుపుతాం

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంత్రి లోకేశ్ హామీ


మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఈనాడు, అమరావతి: విశాఖపట్నానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. ఉండవల్లి నివాసంలో లోకేశ్‌తో శుక్రవారం ఆయన భేటీ అయ్యారు. విశాఖకు టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ తెచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నగరం, పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. 'బీచ్ రోడ్డును వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుంది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లైఓవర్లు సమాంతరంగా అభివృద్ధి చేయాలి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించాలి. త్వరగా మెట్రో ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడండి' అని లోకేశ్‌ను గంటా కోరారు. విశాఖను దేశంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలపనున్నట్టు ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. వచ్చే నెల నుంచి పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

రూ. 225 కోట్ల స్థలం.. రూ. 15 లక్షలకే

ఎలా కట్టబెట్టారు?

- శారదా పీఠానికి కేటాయించిన భూములపై పునఃపరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వం కారుచౌకగా అప్పగించిన విలువైన భూములపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వాటిని ఏ ప్రాతిపదికన కట్టబెట్టారో పరిశీలిస్తోంది. ముఖ్యంగా విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలోని శారదా పీఠానికి భీమిలి మండలం కొత్తవలసలో ఎకరం రూ. లక్ష చొప్పున 15 ఎకరాలు కేటాయించారు. బహిరంగ మార్కెట్‌లో అక్కడ ఎకరం రూ. 15 కోట్ల వరకు ఉంది. అంటే ఆ భూమి మొత్తం విలువ రూ. 225 కోట్లు. అంతటి విలువైన స్థలాన్ని కేవలం రూ. 15 లక్షలకే నాటి వైకాపా ప్రభుత్వం అప్పగించింది. దీనిపై పునఃపరిశీలన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నివేదిక కోరింది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతిని జగన్‌కు రాజగురువుగా పలువురు భావించారు. ఈ నేపథ్యంలో వేద విద్యాలయం ఏర్పాటు పేరుతో సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ఆ భూములపై దృష్టి సారించారు. గురువు కోరిందే తడవుగా 2021లోనే భీమిలికి సమీపంలో సర్వే నంబరు 102/2లో 7.70 ఎకరాలు, 103లో 7.30 ఎకరాలు.. మొత్తం 15 ఎకరాలు కేటాయించారు. వీటిని రూ. 22.5 కోట్లకు కేటాయించొచ్చని నాటి ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. అవేమీ పట్టించుకోని అప్పటి ప్రభుత్వ పెద్దలు కేవలం రూ. 15 లక్షలకు కారుచౌకగా అప్పగించేశారు. పీఠానికి స్థలం కేటాయించడంతోనే వైకాపా ప్రభుత్వం ఆగలేదు. కింద నుంచి నేరుగా కొండ మీదకు రోడ్డు వేస్తే విమర్శలు వస్తాయని.. అదేచోట విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)కు 50 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చింది. అలా పీఠం స్థలం మీదుగా అక్కడికి రోడ్డు నిర్మించడం గమనార్హం. ఎన్నికలకు ముందు ఈ ఏడాది జనవరిలో ఆ భూములను వేద పాఠశాలకు కాకుండా వాణిజ్య, నివాస, రెవెన్యూ అవసరాలకు ఉపయోగించుకునేలా పాత ఉత్తర్వులను సవరించి ఇవ్వాలని సీఎంకు పీఠం లేఖ రాసింది. అమలుకు అడుగులు వేసినా.. మార్పులు మాత్రం చేయలేదు.


శారదా పీఠానికి కేటాయించిన భూమిలివే

తుది నిర్ణయంపై

శారదా పీఠానికి కేటాయించిన స్థలంపై తుది నిర్ణయం తీసుకోవాలని కొద్ది రోజుల కిందట భూపరిపాలన శాఖ ప్రధాన కమిషనర్‌కు విశాఖ జిల్లా కలెక్టరు నివేదిక పంపారు. అక్కడ స్థల ప్రాధాన్యం.. ఏ అవసరాలకు వినియోగించొచ్చు, గతంలో పీఠానికి ఎకరం ఎంతకు కేటాయించారు, అప్పటి అధికారులు ఎంతకు ఇవ్వొచ్చని ప్రతిపాదించారు వంటి వివరాలు పొందుపర్చినట్లు సమాచారం. గతంలో విశాఖ జిల్లాలో ప్రజావసరాల పేరుతో కేటాయించిన భూములను ప్రస్తుతం ఏవిధంగా వినియోగిస్తున్నారన్న వివరాలతోపాటు మధురవాడలో ఉపాధి అవసరాలకు కేటాయించిన ఒక స్థలాన్ని ప్రస్తుతం ఆతిథ్యరంగ సేవలకు వినియోగిస్తున్న వైనాన్ని ఉదహరించినట్లు తెలిసింది.

జరిమానా విధించేందుకు కారణాలు నమోదు చేయాలి

- ఆదాయపు పన్నుశాఖ అధికారులకు స్పష్టం చేసిన హైకోర్టు
- రూ.6.65 కోట్ల జరిమానా విధింపు ఉత్తర్వుల రద్దు

ఈనాడు, అమరావతి: అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో సంతృప్తికరమైన కారణాలను నమోదు చేయకుండా ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జరిమానా విధించడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఓ వ్యాపారికి రూ. 6.65 కోట్ల జరిమానా విధిస్తూ సంయుక్త కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఆదాయపు పన్ను చట్టంలోని ఓ సెక్షన్ నిబంధనలకు విరుద్ధంగా అమరేందర్ అనే వ్యాపారి రూ. 6.65 కోట్లను నగదు రూపంలో రుణంగా తీసుకున్నారని.. అంతే మొత్తంలో అధికారులు జరిమానా విధించారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మదింపు(అసెసింగ్) అధికారి జరిమానా విధించేందుకు గల కారణాలను నమోదు చేయకుండా అసెస్‌మెంట్ ఉత్తర్వులను సంయుక్త కమిషనర్‌కు పంపారని అన్నారు. వాటి ఆధారంగా సంయుక్త కమిషనర్ రూ. 6.65 కోట్ల జరిమానా విధించారని, ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. జరిమానా విధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది.


పట్టుబడిన గంజాయి

అదుపుతప్పిన కారులో.. 538 కేజీల గంజాయి

- నిందితుల పరారీ


గుంతలో కూరుకుపోయిన కారు

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతలవీధి కూడలి వద్ద శుక్రవారం భారీఎత్తున గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న ఓ వాహనం తెల్లవారుజామున చింతల వీధి గ్రామంలోని రోడ్డు పక్కన ఓ రేకుల ఇంట్లోకి దూసుకెళ్లి గుంతలో దిగబడింది. ఎంత ప్రయత్నించినా కారు బయటకు రాకపోవంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని పరిశీలించారు. కారులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దాన్ని బయటకు తీసి తూకం వేయగా 538 కేజీల గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని సీఐ దీనబంధు తెలిపారు. కారుతో పాటు గంజాయిని పాడేరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన సరకు విలువ రూ. 27 లక్షల వరకు ఉంటుందని సీఐ పేర్కొన్నారు. పాడేరు ఎస్సై సూర్యనారాయణ, వీఆర్‌ఓ రామునాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్రీహోల్డ్' భూముల రిజిస్ట్రేషన్లలో మూడోవంతు అక్రమాలే

- అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో గోల్‌మాల్
- వైకాపా పాలనలో అక్రమాలపై కొనసాగుతున్న పరిశీలన
- రద్దుపై న్యాయనిపుణులతో సంప్రదింపులు

ఈనాడు, అమరావతి: ఫ్రీ-హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు నిత్యం బయటపడుతూనే ఉన్నాయి. నిషిద్ధ జాబితా నుంచి తప్పించిన లక్షల ఎకరాల్లో.. 25,230 ఎకరాలకు సంబంధించి జరిగిన రిజిస్ట్రేషన్లలో మూడోవంతు నిబంధనలకు వ్యతిరేకంగా జరిగినట్లు తేలింది. వీటిని రద్దు చేసే క్రమంలో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం న్యాయనిపుణులను సంప్రదిస్తోంది. అన్నమయ్య జిల్లాలో 2,097 ఎకరాలు, చిత్తూరు-1,101, ప్రకాశం-651, తిరుపతి-592, నంద్యాల జిల్లా-442 ఎకరాలను నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు చేసేశారు. పేదలకు భూములు కేటాయించిన తరవాత 20 ఏళ్లు దాటితేనే ఫ్రీహోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలి. నాటి వైకాపా పాలనలో నేతల సిఫార్సులతో ఇలాంటి నిబంధనలను తుంగలో తొక్కేశారు. నాటి వైకాపా పాలనలో నిషిద్ధ జాబితాలోని భూములకు యజమాన్య హక్కులు కల్పించారు. ఎసైన్డ్ భూములు, ఇనాం భూములు, చుక్కల భూములు, షరతులున్న భూముల కింద మొత్తం 13,59,804 ఎకరాలను నిషిద్ధ జాబితా (22ఏ) నుంచి నాటి వైకాపా ప్రభుత్వం తొలగించింది ఇందులో ఇప్పటివరకు...1.14 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా తప్పించారు. వీటిని మరోమారు పరిశీలిస్తుండగా..రిజిస్ట్రేషన్లు జరిగిన వాటిలోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. వీటి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ఇప్పుడు రెవెన్యూ శాఖకు పెద్ద సవాలుగా మారింది.

20 ఏళ్లు పూర్తికాకున్నా..

రిజిస్ట్రేషన్లు జరిగిన 25,230 ఎకరాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా 7,547 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు చేశారు. ఇందులో 20 ఏళ్లు పూర్తికాని ఎసైన్డ్ భూములు 830 ఎకరాలు ఉన్నాయి. యాజమాన్య హక్కుల కల్పన జీవో 595ను నాటి ప్రభుత్వం 2023 డిసెంబరు 19న జారీ చేసింది. ఈ తేదీకి 20 ఏళ్లకు ముందు కేటాయించిన ఎసైన్డ్ భూములకే ఈ జీవో వర్తిస్తుంది. అయితే 2003 తరవాత లబ్ధిదారులకు ఇచ్చిన భూములను కూడా నిషిద్ధ జాబితా నుంచి తప్పించడం గమనార్హం. తమకు అనుకూలంగా ఆన్‌లైన్‌లో ఆప్షన్లను మార్చుకొని.. రెవెన్యూ సిబ్బంది పేట్రేగిపోయారు. అన్నమయ్య జిల్లాలో 265, చిత్తూరు-268, తిరుపతి-69, ప్రకాశం-50, నంద్యాలలో 72 ఎకరాలకు గడువు విషయం పట్టించుకోకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ల ఆమోదం లేకుండానే మరో 800 ఎకరాల ఎసైన్డ్ భూములకు (శ్రీసత్యసాయి జిల్లాలో 511, అన్నమయ్య-173, చిత్తూరు-48 ఎకరాలకు) రిజిస్ట్రేషన్లు జరిగాయి.

మరో 150 ఎకరాలకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో లేకున్నా...రిజిస్ట్రేషన్లు జరిగిపోవడం సంచలనాన్ని కలిగిస్తోంది. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో ఈ దారుణాలు ఎక్కువగా నమోదయ్యాయి. ఎసైన్డ్ భూములకు సంబంధించి ఆధారాలు స్పష్టంగా లేకున్నా.. .. శ్రీసత్యసాయి జిల్లాలో 780 ఎకరాలు, అన్నమయ్య-629, చిత్తూరు-443, నంద్యాల జిల్లాలో 297 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం.

పోరంబోకు భూములకూ

కోర్టు వివాదాల్లో ఉన్న 57 ఎకరాలకు, ప్రభుత్వ పోరంబోకు 302 ఎకరాలకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అన్నమయ్య జిల్లాలో 144, తిరుపతిలో 112, నెల్లూరు జిల్లాలో 22 ఎకరాలను అన్యాక్రాంతం చేశారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు లేకున్నా కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

20 నాటికి పరిశీలన పూర్తిచేయాలని ఆదేశాలు

నిషిద్ధ జాబితా నుంచి తొలగించిన భూముల వివరాల పరిశీలన ఈ నెల 20వ తేదీనాటికి పూర్తి చేయాలని కలెక్టర్లను రెవెన్యూ శాఖ ఆదేశించింది. అలాగే నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించిన భూముల వివరాలను కూడా మరోసారి పరిశీలించాలని కోరింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం బాధ్యులను నిర్ధారించి, శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించాలని రెవెన్యూ శాఖ భావిస్తోంది.

14 నుంచి పల్లె పండగ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం నియోజకవర్గంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పల్లె పండగను నిర్వహిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. వీరవాసరం మండలం కొణితివాడలో ఈ నెల 14న ఉదయం 10.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

వానొస్తే వరద.. ఆపై బురద!

ఆకివీడువాసులకు తప్పని మురుగు కష్టాలు

- వార్డులు - 20
- జనాభా- 35 వేలు


నగర పంచాయతీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో నిలిచిన వాననీరు

ఆకివీడు, న్యూస్‌టుడే: కొద్దిపాటి వర్షానికే ఆకివీడు నగర పంచాయతీలో కొన్ని నివాసిత ప్రాంతాలు జలమయమవుతున్నాయి. తర్వాత రోజుల తరబడి బురద, మురుగు సమస్య వెంటాడుతోంది. కొన్ని వార్డుల పరిధిలో పూర్తిస్థాయి డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడమే దీనికి కారణం. డ్రెయిన్లు ఉన్న చోట కూడా నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు మురుగు రహదారులపై నుంచి ప్రవహిస్తోంది. పట్టణం మీదుగా వెళ్లే 165వ నంబరు జాతీయ రహదారిపై కూడా నీరు నిలిచిపోవడంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.

వ్యర్థాలతో అవరోధాలు

ప్రధాన, అనుసంధాన డ్రెయిన్లు పలు చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. దీనికి తోడు కొన్ని ప్రాంతాల్లో ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలు, దుకాణ సముదాయాల ముందు డ్రెయిన్లపై కాంక్రీటుతో శ్లాబు వేసుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఘన వ్యర్థాలు కాలువల్లో అడ్డుపడి సాధారణ రోజుల్లో సైతం మురుగు ముందుకు సాగడం లేదు. ఇక వర్షం కురిసిందంటే ప్రజల కష్టాలు రెట్టింపవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల చుట్టూ వారాల తరబడి మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన, దోమల బెడదతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా మురుగు పారుదలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.


ఆకివీడులో జాతీయ రహదారి ఇలా..

ఆటోలో మరిచిపోయిన సంచి అప్పగింత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఓ మహిళ ఆటోలో మరిచిపోయిన సంచిని తిరిగి అప్పగించినట్లు భీమవరం రెండో పట్టణ పోలీసులు చెప్పారు. వారి కథనం ప్రకారం.. రాయలం గ్రామానికి చెందిన దండు పద్మావతి శనివారం అమెరికా వెళ్లనున్నారు. ఆమె శుక్రవారం భీమవరం వచ్చి ఆటోలో ప్రయాణించారు. దిగేటప్పుడు తన చేతి సంచిని ఆటోలో మరిచిపోయారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇవ్వగా సీఐ జి.కాళీచరణ్ ఆదేశాలతో ఏఎస్సై ఎం.మోహనరావు, కానిస్టేబుల్ నరసింహారావు ఆరా తీసి ఆటో ఏ ప్రాంతంలో ఉందో గుర్తించారు. మరోపక్క ఆ ప్రయాణికురాలి ఆచూకీ కోసం ఆటో చోదకుడు కూడా వెతుకుతుండగా పోలీసులు వెళ్లి సంచిని తీసుకుని ఆమెకు అప్పగించారు. దానిలో విమాన టిక్కెట్, చరవాణి, రూ.5 వేల నగదు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

జ్వరాలపై ఇంటింటా సర్వే



వివరాలు తెలుసుకుంటున్న సిబ్బంది

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ములపర్రు శివారు పెదగర్వులో జ్వరాలు విజృంభించడంతో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై సర్వే చేశారు. ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది పరిసరాలు శుభ్రం చేయించే పనులు, బ్లీచింగ్ చల్లించే పనులు వంటివి చేయిస్తున్నారు. ఈ సందర్భంగా సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎంపీహెచ్ఈవో భృంగేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జ్వరం వస్తే తక్షణం వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

18 నుంచి 30 వరకు రెవెన్యూ గ్రామసభలు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ మండలంలో రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి.అనిత కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 18న వెంకట్రామపురం, మునమర్రు, 19న కొఠాలపర్రు, తామరాడ, 22న రామన్నపాలెం, 23న ఇలపర్రు, 24న నడిపూడి, 25న వడలి, 26న సిద్ధాంతం, 29న చెరుకువాడ, 30న పెనుగొండలో నిర్వహిస్తామన్నారు. రీ సర్వే అభ్యంతరాలను గ్రామసభల్లో స్వీకరిస్తామన్నారు.

భాజపా సభ్యత్వ కార్యక్రమం

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాళీపట్నం పడమరలో శుక్రవారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాబీ, అంజి, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట : 91212 29087

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే

సమస్య: దగ్గులూరు మసీద్ దగ్గర విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుపోయాయి. దీంతో విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుంది. **- హేమంత్, దగ్గులూరు**

సమాధానం: పరిశీలించి పాదులు తొలగిస్తాం. **- ఎల్. శ్రీనివాస్, విద్యుత్తు, ఏఈ**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

సమస్య: స్థానిక 6వ వార్డు షావుకారుపేటలోని కొంతకాలంగా కాలువ శుభ్రం చేయడం లేదు. దీని కారణంగా దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉంటోంది. **- సత్యనారాయణ, షావుకారుపేట**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- దావీదురాజు, పారిశుద్ధ్య అధికారి**

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలోని సగరపేట సమీపంలోని పశువుల చెరువు సమీపంలో ప్రధాన రహదారి చెంత ఉన్న విద్యుత్తు పరివర్తకం చుట్టూ పాదులు కమ్మేశాయి. ఈ పరిస్థితిలో వర్షం వస్తే తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతోంది. **- సి.సత్యనారాయణ, సగరపేట**

సమాధానం: సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతాం. **- కొల్లు సుధాకర్, నరసాపురం గ్రామీణ, విద్యుత్తు, ఏఈఈ**



అధ్వాన స్థితిలో సరిపల్లి పంట కాలువ

కాలువలు ఇలా.. నీరు పారేదెలా...

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పంట కాలువల నిర్వహణ లేక అధ్వాన స్థితికి చేరుకున్నాయి. గుర్రపు డెక్క, తూడుతో నిండిపోయి సాగునీరు ముందుకు సాగక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. నరసాపురం-సరిపల్లి, సగంచెరువు-మల్లవరం పెదలంక, రుస్తుంబాద-మంగలగుంటపాలెం, చిట్టవరం-గొంది పంట కాలువలు ఆక్రమణలతో పాటు తూడు, డెక్క నిండిపోయి కాలువల రూపు మారిపోయాయి. గత ఐదేళ్లలో కనీసం గుర్రపు డెక్క తొలగించని పరిస్థితిలో ఉన్న ఈ కాలువల ద్వారా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 3500 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగవుతోంది.

ప్రక్షాళనకు చర్యలు

మండలంలోని పలు ప్రధాన పంట కాలువల్లో తూడు, డెక్క తొలగించేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. రబీ సాగుకు ముందు కాలువ ప్రక్షాళన చేసే పనులను చేపడతాం. **- బి. మోహన కృష్ణ, ఏఈఈ, జలవనరులశాఖ, నరసాపురం విభాగం**



మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి

వాసవీశాంతిధాంలో

మార్టేరు కనకదుర్గ

అడవిపాలెంలో...

యలమంచిలిలో...

చింతపర్రులో...

జయజయహే.. మహిషాసురమర్దిని



కొత్తపాలెంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు

పెనుగొండ, న్యూస్‌టుడే: నగరేశ్వర, మహిషాసురమర్దిని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం దుష్టులను సంహరించేందుకు భయంకర రూపంలో అవతారమెత్తిన మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి, మహిషాసుర మర్దిని అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నగరేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, సూర్యనమస్కారాలు, మంత్ర పునశ్చరణలు, మహాలింగార్చన, అమ్మవార్లకు కుంకుమ పూజలు, సాయంత్రం కుమారి పూజ, నీరాజన మంత్రపుష్పం, ప్రసాద వినియోగం చేశారు. ★ స్థానిక వాసవీశాంతిధాంలో శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

★ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, అనంతలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక నగరేశ్వర స్వామిని, మహిషాసుర మర్దిని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని దర్శించుకుని సిద్ధి వినాయక ఆలయంలో పూజలు, నగరేశ్వరస్వామికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ ఈవో గుబ్బల రామపెద్దింట్లరావు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో పెనుగొండ సర్పంచి నక్కా శ్యామలాసోని, జనసేన నాయకుడు కొండవీటి శ్రీనివాసరావు, రాము, నానాజీ, వేదవ్యాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర, పోడూరు, ఆచంట, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొడమంచిలిలోని మావుళ్లమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆచంట రామేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారికి దమ్మ గోపాలకృష్ణ దంపతులు మహాలక్ష్మీదేవి అలంకరణ చేయించగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. మార్టేరు శివరావుపేటలోని కనకదుర్గమ్మ వారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెనుమంట్ర, నత్తారామేశ్వరం, పొలమూరు, ఆలయాల్లో మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆచంట, పెదమల్లం, పోడూరు, పెనుమదం, గుమ్మలూరు, వేడంగి, తూర్పుపాలెంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలు ఊరువాడా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. అడవిపాలెం, యలమంచిలి, దొడ్డిపట్ల కనకదుర్గ ఆలయాల్లో కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి సమయంలో కోలాట భజనలు, భక్తి గీతాలాపన కార్యక్రమాలు జరుగుతున్నాయి. శనివారం విజయదశమి సందర్భంగా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలంలోని పలు కూడలిలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల వేదికలపై మహిళలు లలితా సహస్ర పారాయణం చదివారు. అనంతరం చింతపర్రు, దగ్గులూరు గ్రామాల్లో అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పూజా కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహర్నవమి సందర్భంగా నరసాపురం పట్టణం స్టీమర్ రోడ్లో ఏర్పాటు చేసిన అమ్మవారికి సిద్ధి ధాత్రి దేవి అలంకరణ చేశారు. రాయపేట, పీచుపాలెం, రుస్తుంబాద, కొత్తపాలెం, తూర్పుతాళ్లు, కుక్కలవారితోట తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల్లో సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయం, పేరుపాలెం సౌత్ దిండ్లలో కనకదుర్గమ్మ, రుస్తుంబాద గోగులమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఒక చోట చేరిన నాలుగు తరాల కుటుంబాలు

ఆచంట(మార్టేరు), న్యూస్‌టుడే: ఆచంట వేమవరంలో శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నస్సేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో నాలుగు తరాల కుటుంబాలు ఒక చోటకు చేరాయి. ఐక్యత గల కుటుంబం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా కుటుంబ సభ్యులు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ నేడు సొంత కుటుంబాల్లోనే ఆప్యాయత, అనురాగాలు కరవయ్యాయని ఈ పరిస్థితుల్లో తమ ద్వారా ప్రజలు ఒక సందేశం పంపాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

జనసేనలో వైకాపా ప్రజాప్రతినిధుల చేరిక నేడు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీకి చెందిన పలువురు వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులు శనివారం మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేనలో చేరనున్నారు. వైస్ ఎంపీపీ తైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి జ్యోతి మహేశ్వరి, దొరబాబు దంపతులు, ఉప సర్పంచి బోణం నరసింహారావులు జనసేనలో చేరనున్నట్లు తెలిపారు.

నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటు నమోదు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గంలోని ఓటర్ల నమోదు కోసం నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్ల నమోదుకు నవంబర్ 1 నుంచి 6 వరకు ఫారమ్ 18లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల ఓటర్ల జాబితాలో గతంలో నమోదై ఉన్నప్పటికీ అర్హులందరూ కొత్తగా నమోదు చేసుకోవాలన్నారు. డిగ్రీ ఎక్కడ పూర్తి చేసినప్పటికీ వారి సాధారణ నివాసం ఎక్కడ ఉంటే ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు.

కోడి గుడ్లలో పోషకాలు



కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న ఆనందరావు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: కోడి గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు తదితర పోషకాలు ఉంటాయని, ఏ వయసు వారైనా సులభంగా జీర్ణించుకోగలరని వెంకట్రామన్నగూడెం గేదెల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త కె.ఆనందరావు పేర్కొన్నారు. స్థానిక గేదెల పరిశోధన స్థానంలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఏటా అక్టోబరులో రెండో శుక్రవారం నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం సిబ్బందికి ఉచితంగా గుడ్లు పంపిణీ చేశారు. సీనియర్ శాస్త్రవేత్త కె.నాగరాజకుమారి, కేవీకే శాస్త్రవేత్త దేవీ వర ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

18న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 18న నిర్వహించే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సంఘ జిల్లా సహాయ కార్యదర్శి దానం వరప్రసాద్ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన కరపత్రాలను మండలంలోని పెదతాడేపల్లి రైస్‌మిల్లు కార్మికులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు వాస్తవ నష్టాల ఆధారంగా సహాయం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో డి.వెంకట్రావు, నాగేశ్వరరావు, ముసలయ్య, రామకృష్ణ, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

బాలిక మృతి ఘటనలో ముగ్గురిపై కేసు

మొగల్తూరు, న్యూస్‌టుడే: అదృశ్యమైన బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్సై జి.వాసు తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై తెలిపిన సమాచారం మేరకు.. మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలిక ఈ నెల 5న అదృశ్యమైంది. బాలిక, ఆ బాలికను అపహరించిన యువకుడు గుడాల ఏకలవ్య మూడు రోజుల కిందట హైదరాబాదులో విషపు గుళికలు తిని ఆత్మహత్యాయత్నం చేశారు. వారిని చికిత్స నిమిత్తం ఆ ప్రాంత వాసులు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. బాలిక అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై జి.వాసు హైదరాబాదుకు వెళ్లారు. అక్కడ శవపంచనామా పూర్తయిన అనంతరం బాలిక మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువస్తున్నారు. ఏకలవ్య పరిస్థితి కూడా విషమంగా ఉందని ఎస్సై తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి బాలికను అపహరించిన యువకుడు గుడాల ఏకలవ్య, దీనికి సహకరించిన ఆ యువకుడి తల్లి కనక లక్ష్మి, అన్న నాగ దుర్గా ప్రసాద్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులపై..

నరసాపురం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై శుక్రవారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఆమె కథనం మేరకు.. పట్టణంలోని మూడో వార్డుకు చెందిన మహిళకు కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన రెల్ల విజయ కుమార్‌తో 2021లో వివాహమైంది. కొంతకాలంగా భర్త, మామ, ఆడపడుచు, మరిది అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

తప్పిన పెనుప్రమాదం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీ కార్యాలయ సమీపంలో విద్యుత్తు వైరు తెగి పడిన సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం మధ్యాహ్నం రహదారి పక్కనే ఉన్న విద్యుత్తు పరివర్తకంలో శబ్దం, వైర్లలో మంటలు సంభవించాయి. అదే సమయంలో విద్యుత్తు వైర్లు తెగిపడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ఆ రహదారిపై సంఘటన జరిగే సమయంలో ఎవరూ సంచరించ లేదు. దీంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విద్యుత్తు ఏఈ శివకుమార్ సరఫరా నిలిపేయించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించి సరఫరా పునరుద్ధరించారు.

నాడు నిర్లక్ష్యం.. నేడు ప్రాధాన్యం



గతంలో రంగులు వెలిసిపోయి

ఇటీవల రంగులు వేశాక

పాలకొల్లు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రామగుండం పార్కుకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. వాస్తవానికి 2019 నాటికే 90 శాతం పనులు పూర్తయిన ఈ పార్కును తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. పార్కులో ఉన్న విగ్రహాల రంగులు వెలిసిపోయి సిమెంట్ చేసిన ప్రాంతాల్లో గచ్చు రాళ్లు పాడై చిందర వందరగా తయారైంది. ఇటీవల అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఈ పార్కుపై దృష్టి సారించింది. పురపాలిక మంత్రి నారాయణను తీసుకొచ్చి కావలసిన వసతుల గూర్చి స్థానిక ఎమ్మెల్యే, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం పాడైపోయిన గచ్చు పనులతో పాటు విగ్రహాలకు రంగులు వేయడంతో నూతన శోభ కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.

జారితే... అంతే సంగతులు..!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: కొద్దిపాటి వర్షం వస్తే రహదారిపై నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నారు. సిద్ధాంతం-ఆచంట ప్రధాన రహదారి ములపర్రు పంచాయతీ సమీపంలో రహదారిపై నీరు నిలిచిపోతోంది. రాకపోకలు సాగించే వాహనచోదకులు జారి పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి.



ములపర్రు పంచాయతీ సమీపంలో మలుపు వద్ద నీరు

తాళం వేసిన ఇంట్లో చోరీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: తాళాలు బద్దలుకొట్టి దొంగలు రెండిళ్లలో చోరీకి పాల్పడిన ఘటన పాలకొల్లులో చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సూర్యతేజస్ నగర్‌కు చెందిన రెండు ఇళ్లలో కాపవరపు వరలక్ష్మీదేవి తన కుమార్తెతో కలిసి యలమంచిలి బంధువుల ఇంటికి, పక్కింటిలోని ఆమె వదిన అయిన పుల్లేటికూరి లలితాదేవి విజయవాడ అమ్మవారి గుడికి ఈ నెల 9వ తేదీ సాయంత్రం వెళ్లారు. తిరిగి 10వ తేదీ సాయంత్రం వరలక్ష్మీదేవి ఇంటికి తిరిగి వచ్చి చూసుకునే సరికి రెండిళ్ల తలుపులు, బీరువా బద్దలు కొట్టి ఉన్నాయి. విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లలితాదేవి ఇంటిలో ఏవిధమైన వస్తువులు లేకపోవడంతో వరలక్ష్మీ దేవి బీరువాలో ఉన్న 10 కాసుల బంగారం వస్తువులు దొంగలించారన్నారు. దీనిపై గురువారం రాత్రి బాధితురాలు వరలక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ కె.రజనీకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మార్టేరులో బంగారం, నగదు..

మార్టేరు, న్యూస్‌టుడే: మార్టేరు గుణ్ణం చెర్వు ప్రాంతంలో నివసిస్తున్న టి.తిరుమల సుబ్బిరెడ్డి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. ఈ నెల 10న ఇంట్లో వారంతా పొరుగు ప్రాంతానికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూసుకునే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటం గుర్తించారు. ఇంట్లో ఉండాల్సిన 16 గ్రాముల బంగారం, 10 వేలు నగదు కనిపించకపోవడంతో తమకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటేశ్వరరావు చెప్పారు.

గోశాల కాదిది..



గోవులున్నాయి కదా.. అని గోశాల అనుకునేరు. నరసాపురం గోదావరి తీరంలోని కైలాసభూమి ఇది. ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహిస్తారు. పక్కనున్న డంపింగ్ యార్డులోని వ్యర్థాలను తినేందుకు వచ్చిన ఆవులు నీడ కోసం అంపశయ్య చెంతకు వచ్చి ఇలా సేద దీరుతున్నాయి. **- ఈనాడు, నరసాపురం**

పేదల మేలుకోరే ప్రభుత్వం ఇది


నిత్యావసరాలు విక్రయిస్తున్న ఆర్డీవో, అంగర

పాలకొల్లు, న్యూస్‌టుడే: తక్కువ ధరలకే నిత్యావసరాలను అందిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల మేలు కోరుకునేదని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. స్థానిక అడబాల థియేటర్ పక్కనున్న పురపాలక సముదాయంలో రూ.50కే కిలో టమాటాలు, రూ.47కు కిలో ఉల్లి, సన్‌ఫ్లవర్ నూనె రూ.127కు విక్రయించే స్టాలును నరసాపురం ఆర్డీవో దాసి రాజుతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. బహిరంగ బజార్లో నిత్యావసరాల ధరలు పెరిగినపుడల్లా ఆయా సరకులను రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకు విక్రయించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్డీవో అన్నారు. తహసీల్దార్ దుర్గా కిశోర్, కూటమి నాయకులు జీవీ, కర్నేని గౌరునాయుడు, ధనాని ప్రకాశ్, జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రశంసలు

ఉంగుటూరు, నిడమర్రు, పెదపాడు- న్యూస్‌టుడే: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఇటీవల ఏలూరులో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ఐసీడీఎస్ ఆధ్వర్యాన వట్లూరు టీటీడీసీలో సంయుక్త కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చేతులమీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురం, నిడమర్రు మండలం పత్తేపురం ఉన్నత పాఠశాలల .విద్యార్థినులు జి.కావ్యశ్రీ, సిరిశెట్టి అమృతలక్ష్మీ సాయి, పెదపాడు మండలం వట్లూరులోని గురుకుల బాలికల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు పత్రాలు అందుకున్న వారితో ఉన్నారు. వారిని ప్రధానోపాధ్యాయులు షేక్ నాగూర్ మీరా సాహెబ్, పీవీ సత్యనారాయణ, ప్రధానాచార్యురాలు దాసరి మేరీ ఝాన్సీరాణి అభినందించారు.

ప్రమాదంలో ప్రజారోగ్యం...!

కానరాని మంచినీటి ట్యాంకుల శుభ్రత

ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ గ్రామీణ న్యూస్‌టుడే

ఆచంట నియోజకవర్గ పరిధిలో 60 గ్రామాల్లో 140 రక్షిత మంచినీటి, రెండు సీపీడబ్ల్యూఎస్(ఆచంట, గుమ్మూలూరు) పథకాలు ఉన్నాయి. వీటి ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. ఎక్కువ శాతం గ్రామాల్లో క్లోరినేషన్ సక్రమంగా లేదు. ఇష్టానుసారంగా బ్లీచింగ్ వాడుతున్నారు. క్లోరోస్కోప్ పరికరం ద్వారా నీటిలో క్లోరిన్ శాతాన్ని తెలుసుకుని శుద్ధ జలం సరఫరా చేయాల్సి ఉన్నా పంచాయతీలు సరిగ్గా పాటించడం లేదు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో మురుగు డ్రెయిన్లలో పైపులైను ఉన్నాయి. ఫిల్టర్ బెడ్‌లను సైతం గాలికి వదిలేశారు. ఒకే ట్యాంకు నుంచి గ్రామంలో సరఫరా అవుతున్న నీటిని వేర్వేరు ప్రదేశాల్లో నమూనాలు తీసి సచివాలయ ధ్రువీకరణ ప్రయోగశాలలో పరీక్షలు చేస్తే వేర్వేరు ఫలితాలు వస్తున్నాయి.



సుమారు 7 వేల జనాభా ఉన్న పొలమూరు పంచాయతీలో రక్షిత మంచినీటి పథకాల సరఫరా చేస్తున్న నీరంతా ఉప్పుగా ఉండటంతో తాగడానికి పనిచేయడం లేదు. నీరు కొనుగోలు చేయాల్సి రావడంతో ప్రజలకు ఆర్థిక భారం తప్పడంలేదు. పంచాయతీ సరఫరా చేసే నీటితో నింపిన వంట, ఇతర సామగ్రితో పాటు వాషింగ్ మిషన్, తదితర ఉపకరణాలు పాడవుతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.

పొలమూరులో ఉప్పు నీటి సరఫరాతో తుప్పు పట్టిన పాత్ర

పరీక్షలు నామమాత్రమే...!

నీటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రతి సచివాలయానికి జలజీవన్ మిషన్ కింద రూ.1700 విలువైన ఫీల్డ్ టెస్టింగ్ కిట్‌లు అందజేశారు. నీటి నమూనాలు సేకరించి పరీక్షించేలా సచివాలయాల్లో ఇంజనీరింగ్ సహాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వీరు పరీక్షలు చేసి అంతర్జాలంలో నమోదు చేయడంతో పాటు గ్రామ సచివాలయాల వద్ద ప్రదర్శించాలి. కానీ ఇవన్నీ నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఇది సక్రమంగా జరిగితే ప్రజలకు సరఫరా చేస్తున్న నీటిలో క్లోరైడ్, ఫ్లోరైడ్ కాఠిన్యత, గాఢత, లవణీయత, నైట్రేట్లు ఏ మేరకు ఉన్నాయన్నది తెలుస్తుంది. చాలా సచివాలయాల్లో ఈ కిట్లు మూలన పెట్టారు. ట్యాంకుల శుభ్రం, క్లోరినేషన్ చేయడం, సురక్షిత నీటిని పరీక్షించే బాధ్యత ఆయా గ్రామాల పంచాయతీలదేనని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజు తెలిపారు.

మండలం	నీటి పథకాల సంఖ్య
ఆచంట	54
పెనుగొండ	36
పెనుమంట్ర	26
పోడూరు	24

నల్ల బోర్డుల్లో వివరాలెక్కడ...

పదిహేను రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేసి.. ఆ తేదీ, తర్వాత శుభ్రం చేయాల్సిన తేదీలను నల్ల బోర్డుపై రాయాలి. అది సరిగా అమలు చేయడం లేదు. కొన్ని గ్రామాల్లో ట్యాంకుల వద్ద నల్ల బోర్డు ఆనవాళ్లే లేవు. మరికొన్ని చోట్ల పాత తేదీలతో బోర్డులు దర్శనమిస్తున్నాయి.


అపరిశుభ్రంగా ఉన్న పెదగర్వు మంచినీటి ట్యాంకు ప్రాంతం


నామమాత్రంగా మారిన భట్లమగుటూరులోని నల్లబోర్డు

అల్లుకున్న నిర్లక్ష్యం!


కొఠాలపర్రు సెంటర్‌లో స్తంభాన్ని అల్లుకున్న పాదులు

పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో విద్యుత్తు నిర్వహణ పనులు అరకొరగా సాగుతున్నాయి. ఫలితంగా కొద్దిపాటి గాలులకు సరఫరా నిలిచిపోయి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కొఠాలపర్రు మెయిన్ సెంటర్ విద్యుత్తు స్తంభాన్ని పాదులు భారీగా అల్లుకున్నాయి. సమీపంలోని పరివర్తకం వద్ద ఇదే పరిస్థితి. ఇతర గ్రామాల్లోనే ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ విషయమై ఆ శాఖ ఏఈ రాంబాబు మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బాలిక భద్రత.. సామాజిక బాధ్యత

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బాలికల భద్రత సామాజిక బాధ్యతని కలెక్టర్ నాగరాణి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి సంబంధించిన గోడపత్రాలను ఆమె తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలకు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా భరోసా ఇవ్వాలన్నారు. బాలికలు, యువతులపై దాడులను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

అమ్మవారి సేవలో జడ్పీ ఛైర్‌పర్సన్

పెదపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సత్యవోలులో జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ దంపతులు శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని ఆలయంలో మహిషాసురమర్దినిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్ దంపతులకు గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానికులు పద్మశ్రీ దృష్టికి తెచ్చారు. వాటిపై ఆమె సానుకూలంగా స్పందించారు.

ఎన్డీయే అభ్యర్థిని గెలిపించుకుందాం: ఎమ్మెల్యే

మార్టేరు, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిని సమష్టిగా కష్టపడి గెలిపించుకుందామని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మార్టేరులో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో తెదేపా, జనసేన, భాజపా శ్రేణులతో సమన్వయం పనిచేసి పట్టభద్రులను గుర్తించి వారు ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలని కోరారు. ఏపీ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ(ఏపీఐఐసీ)ఛైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియ వచ్చే నెల 6తో ముగుస్తుందని, ఆ లోపు ప్రణాళికతో శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల కోఆర్డినేటర్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వి.చిరంజీవిరావు మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేయించడం ముఖ్యమని.. ఓటు వేయించడం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం, పి.రాజశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పితాని, పక్కన రామరాజు, తదితరులు

తక్కువ ధరకే నిత్యావసర సరకులు

ఆచంట(మార్టేరు), న్యూస్‌టుడే: మార్కెట్లో నిత్యావసర ధరలు పెరగడంతో ప్రభుత్వం రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే సరకులను అమ్ముతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మార్టేరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం ఆయన రైతు బజారును ప్రారంభించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. నిత్యావసర సరకులు, కూరగాయల ధరలను క్రమబద్ధీకరించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఏర్పాటు చేసిన ఈ రైతు బజారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యకుమారి, తహసీల్దార్ సోమేశ్వరరావు, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

వీడని పారిశుద్ధ్య సమస్య

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. శివారు ప్రాంతాల్లో చెత్త సక్రమంగా తరలించడం లేదు. నేటికీ కొన్ని ప్రాంతాల్లో కచ్చా డ్రెయిన్లు ఉన్నాయి. డ్రెయిన్లలో పూడిక రోజుల తరబడి తొలగించడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. రాయపేట, రుస్తుంబాద, వైఎస్సార్ కాలనీ, పాత బజారు మార్గం, వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లోని ప్రధాన కాలువలు పూడిక తీసి కొంతకాలం తరువాత తొలగించడం లేదు. వేములదీవి కాలువ గట్టు, పాత బజారు రోడ్డు పక్కన, వైఎస్సార్ నగర్ తదితర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. శివారు ప్రాంతాల్లో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.


పాత బజారు రోడ్డు వద్ద కచ్చా డ్రెయిను

కాలువలో కూలిన చెట్టుతో సాగునీటి ఇక్కట్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం-మొగల్తూరు ప్రధాన పంట కాలువలో రామన్నపాలెం పంట కాలువ ముఖద్వారంలో సీతారామపురం సౌత్ గ్రామ పరిధిలో నిద్ర గన్నేరు చెట్టు కూలిపోయింది. ఈ పరిస్థితి రామన్నపాలెం పంట కాలువలోకి సాగునీరు వెళ్లడం లేదని దీంతో సాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కాలువ దిగువన గల పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. కాలువలో పడిపోయిన చెట్టును తొలగించేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈఈ బి.మోహన కృష్ణ మాట్లాడుతూ చెట్టును తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు.


కాలువలో కూలిన నిద్ర గన్నేరు చెట్టు

ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నాం


మాట్లాడుతున్న కేబీఆర్ నాయుడు

భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైనా చేసిందేమీ లేదని ఏపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేబీఆర్ నాయుడు విమర్శించారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమవరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడతామని తెలిపారు. నాయకులు గోపాలకృష్ణంరాజు, జంపాల సుబ్రహ్మణ్యం, కడలి రామారావు, మద్దాల సాయి, సోము కేశవబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షమొస్తే మడుగు.. ముందుకు పడదు అడుగు

నత్తనడకన మేడపాడు ప్రధాన రహదారి పనులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం కొత్త నవరసపురం నుంచి యలమంచిలి మండలం మేడపాడు ప్రధాన రహదారి పనులు 2014లో తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభమయ్యాయి. కొంత మేరకు పనులు సాగాయి. వైకాపా ఐదేళ్ల పాలనలో అతీ గతీ లేక అధ్వాన స్థితికి చేరుకుంది. దీంతో రహదారి వెంబడి నిత్యం ప్రయాణించే కొత్త నవరసపురం, పాత నవరసపురం, యలమంచిలి మండలం బాడవ, వైవీ లంక, చించినాడ, యలమంచిలి, మేడపాడు తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. 15.5 కిలో మీటర్ల పొడవు ఉన్న ఈ రహదారిని విస్తరించి అభివృద్ధి చేసేందుకు 2019 సంవత్సరానికి అప్పటి తెదేపా ప్రభుత్వం రూ. 40 కోట్ల నిధులు మంజూరు చేసింది. చాలా మేరకు పనులు ప్రారంభించింది. రహదారి వెంబడి ఉన్న పంట కాలువలు, పంట బోదెల వద్ద రక్షణ గోడలు నిర్మించారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారి పనులను పూర్తిగా విస్మరించడంతో ప్రస్తుతం రహదారి అధ్వాన స్థితికి చేరుకుంది. వర్షం వస్తే రహదారి మడుగులా మారుతోంది. రహదారి మీదుగా నిత్యం ప్రయాణించే సుమారు ఆరు గ్రామాల ప్రజలు, నరసాపురం, పాలకొల్లు మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్తుంటారు. పాఠశాల బస్సులు, ఆటోలు, ఇటుక ట్రాక్టర్లు ఈ రహదారి మీదుగా ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నాయి. రహదారి దుస్థితి గురించి వైకాపా పాలనలో అనేక పర్యాయాలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలు గ్రామాల ప్రజలు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోపోవడంతో రహదారి మరింత అధ్వాన స్థితికి చేరుకుంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని త్వరలోనే గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఈ రహదారి అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


పాత నవరసపురం పరిధిలో గుంతల మయంగా రహదారి

పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ

నత్తనడకన జరుగుతున్న కొత్త నవరసపురం-మేడపాడు ప్రధాన రహదారి పనులు త్వరలో చేపట్టేందుకు చర్యలు చేపడతాం. రహదారి అభివృద్ధికి భూసేకరణ సమస్య అధిగమించాల్సి ఉంది. వర్షా కాలం అనంతరం పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తాం.

- జీవీఎస్ కిరణ్ కుమార్, ర.భ.శాఖ డీఈఈ, నరసాపురం

రతన్ టాటా మృతి తీరని లోటు



మాట్లాడుతున్న అచ్యుత రామయ్య పక్కన బెనర్జీ తదితరులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విజయదశమిని పురస్కరించుకుని ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వెంకటరాయపురం సిల్వర్ జూబ్లీపార్కు వద్ద దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుత రామయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి సినీనటులు మాగంటి వేణు బెనర్జీ, ధూళిపాళ పుత్రసత్య మహాదేవుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్యుత రామయ్య మాట్లాడుతూ దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటని అన్నారు. సినీనటుడు బెనర్జీ మాట్లాడుతూ కుటుంబ విలువలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఒకే కుటుంబంగా వేడుకలు నిర్వహించుకోవడం, ఇందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి ముఖ్య అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అదనపు కార్యదర్శి పీవీఎస్ విశ్వనాథ కుమార్, జనరల్ మేనేజర్(హెచ్ఆర్) ఎ.సాంబశివరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్) పి.శ్రీనివాసు, సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు ప్రారంభించారు. తొలి పోటీలో తిరువూరు-నిడదవోలు జట్లు తలపడ్డాయి. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు తెదేపా నాయకులు పరిమి సత్యనారాయణ, పెనుమర్తి రామ్‌కుమార్, కొండ్రెడ్డి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మద్యం దుకాణాల దరఖాస్తులతో రూ.24.44 కోట్ల ఆదాయం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల ద్వారా రూ.24.44 కోట్ల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సీఐ కేఎస్‌వీ కల్యాణ్ చక్రవర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 36 దుకాణాలకు 1,222 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ నెల 14న భీమవరంలో దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ తీస్తారని వివరించారు. లైసెన్సు పొందినవారు 16వ తేదీ నుంచి మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

స్వామి భక్తులకు ఉచిత భిక్ష

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణంలో స్థానిక జాతీయ రహదారి ఆనుకుని శ్రీధర్మశాస్త్ర పంచాయతన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉచిత భిక్ష ప్రారంభించినట్లు గురుస్వామి భరణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతల సహకారంతో అక్టోబర్ 6 నుంచి జనవరి 10వ తేదీ వరకు 100 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 25 వేల మందికి భోజన ఏర్పాటుకు సిద్ధం చేసినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	:79950 67078
పెంటపాడు	:79939 36123
తణుకు గ్రామీణ	:85558 50851
అత్తిలి	:91548 46774

పెంటపాడు, న్యూస్‌టుడే

సమస్య: పెంటపాడు మండలం ఎస్సీ కాలనీల్లో డ్రెయిన్లు వ్యర్థాలతో పూడిపోవడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. దోమల సమస్య అధికంగా ఉంది. **- రమేష్, గ్రామస్థుడు**

సమాధానం: డ్రెయిన్లలో దోమల మందు పిచికారీ చేస్తాం. **- బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: పెంటపాడులోని మినీ రైతుబజారు వద్ద కొందరు బహిరంగంగా మద్యం తాగుతూ జూద క్రీడలు ఆడుతున్నారు. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- శ్యామ్, స్థానికుడు**

సమాధానం: మినీ రైతుబజారు వద్ద పోలీసు సిబ్బందిని పహారా పెడతాం. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం. **-స్వామి, ఎస్సై, పెంటపాడు**

సమస్య: పెంటపాడులోని వెలమ యువజన సంఘం భవనానికి సమీపంలోని మలుపులో డ్రెయిన్ వ్యర్థాలతో పూడిపోవడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. **- సతీష్, స్థానికుడు**

సమాధానం: డ్రెయిన్‌లోని వ్యర్థాలు, పూడిక తొలగిస్తాం. **-బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: పెంటపాడు నుంచి జట్లపాలెం వెళ్లే రహదారి గోతులు పడి అధ్వానంగా మారింది. రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. **- ప్రసాద్, స్థానికుడు**

సమాధానం : రహదారికి పడిన గోతులను పూడ్చిస్తాం. **- రవిబాబు, ర.భ.శా. ఏఈ**

తాడేపల్లిగూడెం వన్‌టౌన్,న్యూస్‌టుడే

సమస్య: తాడేపల్లిగూడెం పట్టణం బ్యాంకు కాలని పార్కు వద్ద రహదారిలో మురుగు చేరి చిత్రంగా మారుతుంది **- అజయ్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి రహదారిలో మురుగునీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం **- శ్రీమన్నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సమస్య: తాడేపల్లిగూడెం విశ్వదుర్గేశ్వరిపేట మలుపులో చెత్త పేరుకుని రహదారిలోకి వస్తోంది **- కిరణ్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

☛ రెండు నెలల కిందట తాడేపల్లిగూడెం పట్టణం తాళ్లముదునూరుపాడుకు చెందిన ఇద్దరు యువకులు పెంటపాడులోని ఓ వేడుకకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా ప్రభుత్వ పోస్టుబేసిక్ ఉన్నత పాఠశాల వద్ద ఎదురుగా వస్తున్న ఓ కారును ఢీ కొట్టడంతో వారు పైకి ఎగిరి రోడ్డుపై పడ్డారు. అందులో ఓ యువకుడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడకక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్ర గాయాలతో ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు శిరస్త్రాణం ధరించి ఉంటే కనీసం ప్రాణాలతో అయిన బయటపడేవాడు.

☛ అయిదు నెలల కిందట తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఓ యువకుడు తణుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పెంటపాడు మండలం ప్రత్తిపాడు జాతీయ రహదారి దాటగానే ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయంకావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శిరస్త్రాణం ధరించి ఉంటే అతను బతికి ఉండేవాడు.

నిర్లక్ష్యం... ఆవిరవుతున్న నిండు ప్రాణం..!

పెంటపాడు, తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే

వాహన చోదకుల నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకోవడమే గాక కుటుంబాలను రోడ్డున పడేలా చేస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవించిడానికి కారణాలు సగానికి పైగా శిరస్త్రాణం లేకపోవడమేనని తేటతెల్లమవుతోంది. ఆ విషయం తెలిసినా ప్రాణాల్ని కాపాడే శిరస్త్రాణాన్ని భారంగా భావిస్తూ పక్కన పెట్టేస్తున్నారు. దీనిపై ట్రాఫిక్ పోలీసులు పదేపదే అవగాహన కల్పిస్తున్నా. వాహన చోదకుల తీరు మారడం లేదు. శిరస్త్రాణం లేకుండా మితిమీరిన వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. వీటి నివారణకు పోలీసులు పలు కార్యక్రమాలు చేపడుతున్నా విఫలమవుతున్నారు. ద్విచక్ర వాహనదారు వెనుక కూర్చొనే వ్యక్తి కూడా శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలన్న నిబంధనలు ఉన్నాయి.

శిరస్త్రాణం లేకుంటే వాహనం నడిపే వారికి మూడు నెలల పాటు లైసెన్సు రద్దు చేసే నిబంధన అమలులోకి వచ్చింది. తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో నిర్వహించి వాహన తనిఖీల్లో గత మూడు నెలల్లో 600 పైగా వాహనదారుల లైసెన్సులు రద్దుకు ఆర్టీఓకి సిఫార్సు చేశామని పోలీసులు చెబుతున్నారు.



శిరస్త్రాణంపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గత ఆరునెలల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో ప్రమాదాల సంఖ్య

మృతులు	క్షతగాత్రులు	చిన్నపాటి గాయాలు
16	40	58

సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి..

వాహన చోదకులు శిరస్త్రాణం ధరించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలనేది లక్ష్యం. మన నిర్లక్ష్యం కుటుంబానికి శాపం కాకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించగలం. జరిమానాలు విధిస్తున్నా మార్పు రావడం లేదు. పోలీసులకు భయపడి కాకుండా రక్షణ కోసం శిరస్త్రాణం ధరించండి.

- విశ్వనాథ్, డీఎస్పీ, తాడేపల్లిగూడెం

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించండి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సబ్ యూనిట్ అధికారి గుడిమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక బండివీధిలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. దోమ కాటు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు గృహాల్లో నీటి నిల్వలు గుర్తించి తొలగించారు. కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి డి.స్వర్ణ కుమారి, సబ్ యూనిట్ ఆరోగ్య సహాయకుడు ఎన్.తాతాజీ, ఆశా కార్యకర్తలు, సీహెచ్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో వైద్య సిబ్బంది

ప్రతిభావంతులకు ప్రశంసలు

ఉంగుటూరు, నిడమర్రు, పెదపాడు- న్యూస్‌టుడే: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఇటీవల ఏలూరులో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ఐసీడీఎస్ ఆధ్వర్యాన వట్లూరు టీటీడీసీలో సంయుక్త కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి చేతులమీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురం, నిడమర్రు మండలం పత్తేపురం ఉన్నత పాఠశాలల .విద్యార్థినులు జి.కావ్యశ్రీ, సిరిశెట్టి అమృతలక్ష్మీ సాయి, పెదపాడు మండలం వట్లూరులోని గురుకుల బాలికల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు పత్రాలు అందుకున్న వారితో ఉన్నారు. వారిని ప్రధానోపాధ్యాయులు షేక్ నాగూర్ మీరా సాహెబ్, పీవీ సత్యనారాయణ, ప్రధానాచార్యాలు దాసరి మేరీ ఝాన్సీరాణి అభినందించారు.



ధ్రువపత్రాలు అందుకుంటున్న విద్యార్థినులు కావ్యశ్రీ, అమృత

కోడి గుడ్లలో పోషకాలు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: కోడి గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు తదితర పోషకాలు ఉంటాయని, ఏ వయసు వారైనా సులభంగా జీర్ణించుకోగలరని వెంకట్రామన్నగూడెం గేదెల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త కె.ఆనందరావు పేర్కొన్నారు. స్థానిక గేదెల పరిశోధన స్థానంలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఏటా అక్టోబరులో రెండో శుక్రవారం నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం సిబ్బందికి ఉచితంగా గుడ్లు పంపిణీ చేశారు. సీనియర్ శాస్త్రవేత్త కె.నాగరాజకుమారి, కేవీకే శాస్త్రవేత్త దేవీ వర ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.



కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న ఆనందరావు

18న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 18న నిర్వహించే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సంఘ జిల్లా సహాయ కార్యదర్శి దానం వరప్రసాద్ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన కరపత్రాలను మండలంలోని పెదతాడేపల్లి రైసుమిల్లు కార్మికులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు వాస్తవ నష్టాల ఆధారంగా సహాయం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో డి.వెంకట్రావు, నాగేశ్వరరావు, ముసలయ్య, రామకృష్ణ, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మహిషాసుర మర్దిని.. దుష్ట సంహారిణి


తణుకులో పూజలు చేస్తున్న మహిళలు, భవానీలు | గాయత్రీదేవిగా విశ్వబ్రహ్మశ్రీ కామాక్షి | సర్వమంగళ అమ్మవారు | వాసవి అమ్మవారు | బైరాగిమఠంలో | ప్రత్తిపాడులో.. | వీరంపాలెం బాలాత్రిపురసుందరి

తాడేపల్లిగూడెం అర్బన్, వన్‌టౌన్, టూటౌన్, పెంటపాడు, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణంలో శుక్రవారం నరసింహారావుపేటలోని విశ్వబ్రహ్మ శ్రీ కామాక్షి అమ్మవారు గాయత్రీదేవిగా, ఏలూరు రోడ్డు శంకరమఠంలోని సర్వమంగళ అమ్మవారు మహిషాసురమర్దినిగా, వాసవీ అమ్మవారు మహాలక్ష్మిగా, శ్రీదేవి మహంకాళమ్మ మహిషాసుర మర్దినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ● తాడేపల్లిగూడెం మండలం నందమూరులో దుర్గా భవాని అమ్మవారిని భవానీల ఆధ్వర్యంలో ఊరేగించారు. [illegible] నాయకుడు శరగన రాంబాబు, వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ముత్యాలంబపురంలో కొలువైన శ్రీముత్యాలమ్మ దేవస్థానంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ● పెంటపాడు మండలం ప్రత్తిపాడు వైకుంఠలోని కనకదుర్గమ్మ దేవస్థానం, కస్పాపెంటపాడు బైరాగిమఠంలోని అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. ● తణుకు పట్టణంలోని వాసవి ఆలయంలో వాసవి మాతను మహిషాసుర మర్దినిగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. బొమ్మల వీధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గకు మహిళలు, భవానీలు ప్రత్యేక పూజలు చేశారు. తణుకు మండలం మండపాక యల్లారమ్మ మహిషాసుర మర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు.


మండపాక యల్లారమ్మ

పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ.. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు చేశారు. పోలీసుల ఆయుధాలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి ధాత్రిగా బాల త్రిపుర సుందరి.. వీరంపాలెం (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోని బాలాత్రిపుర సుందరి పీఠంలో అమ్మవారు సిద్ధి ధాత్రిగా భక్తులకు దర్శనమిచ్చారు. పీఠ నిర్వాహకులు గదిమెళ్ల వెంకటరమణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన హోమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ మల్లికార్జునరావు, పారిశ్రామికవేత్త ఓం నారాయణ అగర్వాల్ దంపతులు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు స్వీకరించారు.


పూజలు నిర్వహిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ మల్లికార్జునరావు దంపతులు

రతన్ టాటా మృతి తీరని లోటు


మాట్లాడుతున్న అచ్యుత రామయ్య, బెనర్జీ తదితరులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విజయదశమిని పురస్కరించుకుని ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వెంకటరాయపురం సిల్వర్ జూబ్లీ పార్కు వద్ద దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుత రామయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి సినీనటులు మాగంటి వేణు బెనర్జీ, దూలిపాళ్ల పుత్రవత్స మహాదేవుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్యుత రామయ్య మాట్లాడుతూ దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటని అన్నారు. సినీనటుడు బెనర్జీ మాట్లాడుతూ కుటుంబ విలువలు ఉట్టిపడేలా ఈ రోజుల్లో సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఒకే కుటుంబంగా వేడుకలు నిర్వహించుకోవడం ఇందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి ముఖ్య అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అదనపు కార్యదర్శి పీవీఎస్ విశ్వనాథ కుమార్, జనరల్ మేనేజర్(హెచ్ఆర్) ఎ.సాంబశివరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్) పి.శ్రీనివాసు, సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఎనలేని కృషి

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నారాయణపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ జిల్లా స్థాయి పురస్కారం అందుకున్న విషయం విదితమే. ఆయన్ను చేబ్రోలు మదీనా మసీదులో కమిటీ సభ్యులు శుక్రవారం సత్కరించారు. చేబ్రోలులో ఉర్దూ పాఠశాలకు నాగూర్ మీరా సాహెబ్ అయిదున్నర సెంట్లు సొంత స్థలం విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు. ఇమామ్ మహ్మద్ ఇర్ఫాన్, మసీదు కమిటీ అధ్యక్షుడు షా మహ్మద్ హుస్సేన్, సభ్యులు పాల్గొన్నారు.

అంతటా అపరిశుభ్రత

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో 380 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాత భవనం శిథిలం కావడంతో ఇటీవల నిర్మించిన భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. వీటిని ఆనుకుని రెండడుగుల మేర మురుగునీరు పేరుకుపోయింది. దీంతో తీవ్ర దుర్గంధం వస్తోంది. విధి లేని పరిస్థితుల్లో అపరిశుభ్ర వాతావరణంలోనే పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు. భవనాన్ని పల్లపు ప్రాంతంలో నిర్మించడంతో సమస్య నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విధి లేని పరిస్థితుల్లో మురుగునీటిలోనే నడుస్తూ... ఉపాధ్యాయులు, విద్యార్థులు మురుగుమధ్యలో వెళ్లాల్సి వస్తోంది. [illegible] సిబ్బంది ప్రయత్నిస్తున్నా... ఫలితం లేకుండా పోతోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.



విద్యార్హతలు ఇవే..

పదో తరగతి: అభ్యర్థి ఏదైనా పాఠశాలలో చదివిన టీసీ గాని, రికార్డు షీట్ గాని ఇవ్వాలి. ఏ పాఠశాలలోనూ ప్రవేశం పొందకపోయినా, ఎటువంటి విద్యార్హత లేకపోయినా పదో తరగతి చదివే సామర్థ్యం ఉంటే ప్రవేశం పొందవచ్చు. 2024 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు.

ఇంటర్: గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి ఉత్తీర్ణత పత్రం ఇవ్వాలి. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో ఒక దాన్ని ఎంపిక చేసుకోవచ్చు. 2024 ఆగస్టు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. (గ్రూపులు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, హెచ్ఈసీ, సీఈసీ ఉన్నాయి.)

ప్రవేశ కాలపరిమితి: ఓపెన్ స్కూల్లో ఏ కోర్సులో అయినా రిజిస్ట్రేషన్ పొందిన నాటి నుంచి అయిదేళ్ల వరకు అడ్మిషన్ చెల్లుబాటు అవుతుంది. అభ్యర్థులు 30 రోజులు తరగతులకు హాజరవ్వాలి. సాధారణ పాఠశాల, కళాశాల ప్రవేశపత్రంతో సమాన అవకాశాలు దూరవిద్య ఉత్తీర్ణత ప్రవేశ పత్రాలకు కల్పించారు.

దూరవిద్య.. బంగారు భవిత

వయసుతో సంబంధం లేకుండా చదువుకునే అవకాశం

వేల్పూరు, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వివిధ కారణాలతో చదువుకు దూరమైన, బడి మధ్యలో మానేసిన వారు, పది, ఇంటర్‌లో అనుత్తీర్ణులు, వయోజనులు మళ్లీ చదువుకునేందుకు ప్రభుత్వం సార్వత్రిక విద్య ద్వారా అవకాశం కల్పిస్తోంది. ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ 2024- 25కు గాను పది, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తోంది. గ్రామీణ యువత, బాలికలు, ఎస్సీ, ఎస్టీలు ప్రత్యేక అవసరాలు గల వారికి విద్యనందించడమే ఓపెన్ స్కూల్ లక్ష్యం.



ర్యాలీ చేస్తున్న డీవైఈవో మురళి సత్యనారాయణ తదితరులు

దరఖాస్తు ఇలా.. పది, ఇంటర్ ప్రవేశాల కోసం 'హెచ్‌టీటీపీఎస్://ఏపీఓపెన్ స్కూల్.ఏపీ.జీఓవీ.ఇన్' వెబ్‌సైట్‌లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. దీని కోసం ఎంపికచేసిన ఓపెన్ స్కూల్ కేంద్రంలో ఇవ్వాలి. ధ్రువపత్రాలు పరిశీలన తర్వాత ప్రవేశం పొందాలి

ఉచితంగా పాఠ్య పుస్తకాలు: నియోజకవర్గానికి సంబంధించి బాలుర ఉన్నత పాఠశాల, [illegible] ఉన్నత పాఠశాల్లో విద్యా కేంద్రాలు ఉన్నాయి. రెండో శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధిస్తున్నారు.

పది, ఇంటర్ చదువుకునేందుకు అవకాశం: 2024- 25 ఏడాదికి పది, ఇంటర్‌లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. పాఠశాలలో చదువుకునే అవకాశం లేని వారికి, వయోజనులకు సార్వత్రిక విద్యావిధానం బంగారు భవిత అందిస్తోంది. దూరవిద్య విధానంలో పది, ఇంటర్ కోర్సులను ఏటా నిర్వహిస్తోంది. - మురళి సత్యనారాయణ, డీవైఈవో, తణుకు